అమృతాంజనము
నన్ను నొప్పులను దివ్యామృతము
అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు-4, బొంబాయి-1, కలకత్తా-7.

Regd. No. M. 1118

సంవత్సరం 46 సంచిక 84

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

అమృతాంజన్‌వారి తామరమందు
Amrutanjan Ltd. RINGWORM OINTMENT
అన్ని చర్మ వ్యాధులకు

గురువారం 25-6-1959 THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 నయాపైసలు

కేరళలో ఉద్యమం కొనసాగించడానికి ప్రదేశ్ కాంగ్రెస్ నిర్ణయం

వచ్చే రెండు నెలల్లో ఆహార పరిస్థితి క్లిష్టం కావచ్చు

రాష్ట్ర వ్యవసాయమంత్రి హెచ్చరిక: కేంద్రాన్ని సంప్రతిస్తున్నట్లు వెల్లడి

ఆంధ్రకు ఆహారమండలం అవసరమని స్పష్టీకరణ

[స్వకీయ విలేఖరి]

కాకినాడ, జూన్ 23: జులై, ఆగస్టు నెలలలో ఆహార పరిస్థితి చాలా క్లిష్టరూపం ధరించగలదని, దీనిని ఎదుర్కొనేందుకే కేంద్రప్రభుత్వంతో సంప్రతింపులు జరుపుతున్నామని వ్యవసాయమంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి నేడు కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో వెల్లడించారు.

ఇంకా ఇలా వివరించారు. "ఆంధ్రలో పోటీధరలు పెట్టి కరళి ప్రభుత్వం ధాన్యం, బియ్యం, ఖరీగు చేస్తున్నందువలన ధరలు పెరుగుతున్నాయి. దక్షిణ ఆహారమండలం నుంచి వేరై ఆంధ్ర ఒక ప్రత్యేక మండలంగా ఏర్పడితే రైతులకు గిట్టుబాటు ధరలు లభింపజేయడమే గాక ఇతర రాష్ట్రాలలో ఆహారలోటును కూడా కొంతివరకు తీర్చవచ్చు. ఉత్పత్తిదారుకు, ప్రజలకు, కూడా ధరలు హ్యాయంగా ఉండేట్లు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది"

"మత్స్య పారిశ్రామికులు వాయిదా పద్ధతిన స్వంతంగా చిన్న పడవలు పొందుటకు రుణాలు ప్రభుత్వం అటవీ సంపదను వినియోగించి సహకారపడగలరు. వడ్రంగులకు, వ్యవసాయదారులకు, అడవులలో కలప చౌకగా లభించేట్లు ప్రభుత్వం కృషి చేస్తున్నది"

సంప్రతికి శ్రీ తల్లా ప్రగడ రామచంద్రరావు హాజరయినట్లు తెలిపారు. శ్రీ గురిశెట్టి గోపాలరావు సత్కారం చేశారు.

పెకింగ్, జూన్ 24: దక్షిణ చైనాలోని క్వాంగ్ టుంగ్ రాష్ట్ర రాజధాని కాన్టన్ సమీపంలో ఈ వేళ ఉదయం వరదవల్ల కనీసం 187 మంది చనిపోయి ఉంటారని అధికారిత్వాలు తెలిపింది.

204 మందికి గాయాలు తగిలాయనీ, మరో 29 మంది ఆచూకీ అసలు తెలియటంలేదనీ వార్తలు అందాయి.

పింహళి పర్యటనలో రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ కొండపట్టణ సమీపంలోని సుందరమైన ప్రదేశాలను సందర్శించారు; కేంద్రసహాయమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ ప్రక్కన వున్నారు.

రాష్ట్రపరిపాలకుడు ఎవరు?

మైసూరు, జూన్ 23: గవర్నరు శ్రీ మంగళదాస్ పక్వాసా ఈ వేళ ఒక పథకంలో స్వాగతప్రసంగానికి సమాధానం చెబుతూ, నిజంగా రాష్ట్రానికి పాలకుడు ఎవరు? అని ప్రశ్న వేసుకుని, చమత్కారంగా సమాధానం చెప్పారు.

చిన్నతనంలో తాను ఉపన్యసించడానికి కూడా ఇతరులు కిప్పింది వినడానికి శిక్షణపొందాడనీ, ఉపన్యసించడమంటే మామూలుగా తమకు ఇష్టం ఉండదనీ గవర్నరు అన్నారు. న్యాయవాది గా పనిచేసినప్పుడు, యితర న్యాయవాదులప్రక్కన కూర్చుని వారు కాస్పేది వినేవారమనీ, తరువాతి బొంబాయి ఎగువసభ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు, తమ పని ఏమీ మాట్లాడకుండా ఇతరులు కిప్పింది వినటమేనని అన్నారు. అతరువాత గవర్నరు అయ్యానని, కాని గవర్నర్లు పరిపాలించరని చెప్పారు. నిజంగా పరిపాలించేది రాష్ట్రమంత్రి వర్గమే నని ఆయన విశదంచేశారు.

బిలాయ్ కర్మాగారం ఉక్కుకడ్డీలు

సంవత్సరాంతానికి మార్కెట్‌ల లభ్యం

రాయపూర్, జూన్ 23: భిలాయ్ ఉక్కుకర్మాగారంలో తయారైన ఉక్కుకడ్డీలు ఈ సంవత్సరాంతానికి మార్కెట్‌లో లభ్యం కాగలవని నిన్న కర్మాగారం అధికారి ఒకరు తెల్పారు.

కర్మాగారంలోని రెండు కొలిములలోను ఆగస్టు, సెప్టెంబరు మాసాల నుంచి 250 టన్నుల ఉక్కుదిమ్మలు చొప్పున తయారుఅవుతాయనీ, తరువాత ఉక్కుకడ్డీల ఉత్పత్తి ప్రారంభమవుతుందనీ అధికారి చెప్పారు. మొదటి యంత్రపు కొలిమిలో రోజుకు 950, లేక 1000 టన్నులు చొప్పున ఇంతవరకు 117655 టన్నుల గుక్క ఇనుము ఉత్పత్తి అయిందనీ, దీని విలువ రు. 2 కోట్ల 50 లక్షలు ఉంటుందనీ వివరించారు. ఉత్పత్తిఅయిన గుక్క ఇనుములో, అప్పుడే 89,500 టన్నులు బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మొదలైన ప్రాంతాలలోని కర్మాగారాలకు పంపటం జరిగిందని ఆయన చెప్పారు.

వ్యవసాయ కమతాల గరిష్ఠ పరిమితి

సెలెక్టుకమిటీ అధ్యక్షుడుగ రంగారెడ్డి నియామకం

హైదరాబాదు, జూన్ 24: రెవిన్యూ మంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి గారిని ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి వ్యవసాయ కమతాల గరిష్ఠ పరిమితిబిల్లు పరిశీలనకు ఏర్పాటు చేసిన జాయింటు సెలెక్టు కమిటీకి అధ్యక్షుడుగ నియమించారు. సెలెక్టు కమిటీకి అధ్యక్షుడుగ వుండిన రెవిన్యూ మంత్రి శ్రీ వెంకట్రావు మరణించినందున మరల ఈ నియామకం అవసరమైంది.

ఈ సంఘం సభ్యులు ఆగస్టులో విజయనగరం, కాకినాడ, మచిలీపట్నం, కర్నూలు, వరంగల్లు నిజామాబాదులపై చివరికి తిరుపతిలో అక్కడ సమావేశాలు జరుపుతారని తెలుస్తోంది.

ఘనా ప్రభుత్వంపై కుట్రకు విదేశ ప్రోత్సాహం

అక్రా, జూన్ 24: ఘనా ప్రభుత్వాన్ని పడగొడితే పదిలక్షల పౌనులు ఇవ్వడానికి ఒక విదేశప్రభుత్వం ముందుకు వచ్చిందని ప్రధాని డాక్టర్ నుక్రుమా హత్యాప్రయత్నానికి సంబంధించి జరిపిన విచారణలో వెల్లడి అయింది.

ఇందువల్ల దేశంలో విద్రోహులపై కఠిన దర్యాప్తులను తీసికొంటామని ప్రభుత్వం ప్రకటిస్తూ, కొన్ని శాసనాలను సవరిస్తోంది.

ప్రధానమంత్రి పై కుట్రకు సంబంధించి విచారణ సంఘం అందజేసిన నివేదికను ప్రభుత్వం ఆమోదించింది. దీనిని ఆమోదించేందుకు పార్లమెంటును సమావేశపరిచి చట్టవిరుద్ధమైన లక్ష్యాన్ని హింసాత్మక పద్ధతిలో సాధించాలని ప్రతిపక్షమైన యునైటెడ్ పార్టీ కార్యదర్శి శ్రీ ఆర్. అపాకా, పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడు యం. కె. అపాలో 1958 జూన్ 5 నుంచి కుట్రపన్నుతున్నట్లు విచారణసంఘం తెలిపింది. వీరితోపాటు అపాలో పోలీసు జూన్ మెన్‌సా అంధోనీ ఘనా స్వాస్థ్యంలోని మేజరుగా పనిచేసిన జెబ్రమేసీ హింసాత్మక ప్రధాని నుక్రుమాను హత్యచేయాలని కుట్ర పన్నినట్లు కూడా దీనిలో పేర్కొన్నారు.

ఈ సంఘంలో మొత్తం ఐదుగురు సభ్యులున్నారు. వీరిలో నుగ్గురు పైవిధంగా తెలిపారు. దీనిని ప్రభుత్వం ఆమోదించింది. ఈ సంఘం అధ్యక్షుడు గాన్ ఎల్లీ పార్స్; న్యాయమూర్తి. మరొకరు ఘనా సుప్రీంకోర్టులోని న్యాయమూర్తి. వీరిగాకుండా అంపాకా, అపాలా, అహీంతీలు కుట్ర పన్నలేనని తెలిపారు.

శాంతి భద్రతల రక్షణదృష్ట్యా యీ క్రింది కార్యక్రమాలను తక్షణమే తీసుకోనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. (1) దేశద్రోహ నేరానికి సంబంధించిన శాసనాల సవరణ (2) రాజద్రోహ నేరాలకు విధించే శిక్షను రెండేళ్ళ నుండి పదిసంవత్సరాలు చేయడం (3) అసత్య వార్తాప్రచారాలకు పెద్ద శిక్షలు (4) ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే నేరాల పరిశోధనకు వీలుగా పోలీసులకు ఎక్కువ అధికారాలు (5) పార్లమెంటు సభ్యుల శిక్షణకు సంబంధించి బ్రిటిష్ కామన్స్ సభకు గల అధికారాలను ఘనా పార్లమెంటుకు ఇవ్వడం.

అస్సాంలో బ్రహ్మపుత్ర నదీ వరదల బీభత్సం

తేయాకు తోటలన్నీ జలమయం: అక్కడక్కడ ప్రాణనష్టం జరిగినట్లు వార్తలు

గౌహతి, జూన్ 23: బ్రహ్మపుత్ర నదీ, ప్రమాదాన్ని సూచించే హద్దుపైన 3.2 అడుగులు రివటంతో, అస్సాం పరిస్థితి మరీ విషమించింది. గౌహతివద్ద నదిమట్టం 163.2 అడుగులు ఉన్నది. బ్రహ్మపుత్ర నది ఉపనది అయిన బార్లీయా నీటిమట్టం రెండున్నర అడుగులు పెరగటంవల్ల, ఆ నదీ పరివాహ ప్రాంతం అంతా, ముఖ్యంగా రంగీయ, నవ్ బరీ ప్రాంతాలు బాగా దెబ్బతిన్నాయి.

ఒక చెంప బ్రహ్మపుత్రానదిమట్టం క్షీణక్షీణ నికి వెళుతూనే ఉండగా, యీవరదల్లో చిక్కుకొని మరణిస్తున్న వారి సంఖ్య కూడా పెరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. కరీంగంజ్ సబ్ డివిజన్‌లో అయిదుగురు మృతి చెందినట్లు తెలియవచ్చింది. వీరిలో 20 ఏళ్ళలోపు బాలురు యిద్దరు, పథారియా కొండలో రక్షకదళాలు తాలూకు పోలీసు కానిస్టేబుల్ ఒకరు ఉన్నారు. పథార్ కిరిజే ప్రాంతంలోని తేయాకు తోటల్లో కొండరాళ్ళు దొర్లడం మూలంగా క్రిందటి వారం అణగారిపోయిన యిద్దరితో సహా యింతవరకు నుగ్గురు మరణించారని ఆ ప్రాంతం నుంచి అందిన వార్తలనుబట్టి తెలిసింది.

పిల్చార్ ప్రాంతంలో దాదాపు 200 తేయాకు ఎస్టేట్లకు చెందిన అనేక తేయాకు తోటలు వరదజలాల్లో మునిగిపోయాయి. బ్రహ్మపుత్ర మరో ఉపనది అయిన ఊరబంద్‌లో నేడు యిద్దరు మునిగిపోయినట్లు యీ పిల్చార్ వార్తలు పిల్లడించేయి. పిల్చార్ అయూజా రోడ్డును అనేక తావుల్లో వరదలు కోసివేయటంవల్ల, రాకపోకలకు యింకా ప్రతిబంధకంగా నే ఉన్నట్లు తెలుస్తున్నది.

అస్సాం, త్రిపురాలను సంధించే అస్సాం, అగర్తలారోడ్డుకూడా చాలా చోట్ల గండ్లు పడ్డది. కొండగాళ్ళు కొట్లో యీ రోడ్డుమీద కంతెవలు కూడా రెండు దెబ్బతిన్నట్లు కరీంగంజ్‌కి అందిన సమాచారాన్నిబట్టి తెలియవచ్చింది.

త్రిపురాకు పోవలసి ఉన్న 50 భక్తుల వాహనాలను, ముంగుకు పంపటానికి మార్గం లేకుండువల్ల, కిలకిలఘాట్ రైల్వేస్టేషన్‌వద్ద, యిక్కడి స్టీమర్ ఘాట్ వద్ద నిలిపివేశారు.

మంత్రి శ్రీ శె. వి. నరసింగరావు ఈ నెల 28 వ తేదీన బయలుదేరి వరదపట్నం గోవాడగెడ్డ తాండవ ప్రాజక్టుకు లేట్ గంటావారి కొత్తగూడెం వాతావరం, తంగేడు, విశాఖపట్నం వెళ్లి జులై 1 తేదీన విమానంలో తిరిగివస్తారు.

కాంబెల్ కాలవ అభివృద్ధి

రు 5½ లక్షలు మంజూరు

హైదరాబాదు, జూన్ 24: ఈ సంవత్సరం కృష్ణాజిల్లాలోని కాంబెల్ కాలవ అభివృద్ధినిమిత్తం అన్ని ఖర్చుల క్రింద కలిపి ప్రభుత్వం రు 6,24 900 లు మంజూరుచేశారు. ఇందులో నిర్మాణాలక్రింద రు 5, 50 లు ఖర్చుఅవనున్నదేశారు.

ఫ్రెంచివారి సహకారంతో చేతి గడియారాల ఫ్యాక్టరీ స్థాపన

పథకానికి భారతప్రభుత్వ ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 23: ఫ్రెంచిసంస్థల సహకారంతో భారతదేశంలో చేతిగడియారాల ఫ్యాక్టరీ నెలకొల్పే పథకాన్ని భారతప్రభుత్వం ఆమోదించింది.

ఈ పథకాన్నమనుసరించి లీ పోర్ల జీరియా డెలావాయ్ సంస్థ, మరికొన్ని ఇతర ఫ్రెంచి సంస్థల సహకారంతో బొంబాయిలోని ఫీనిక్స్ వాచీ సంస్థ చెంబుర్‌లోనూ పూనాలోనూ చేతిగడియారాల ఫాక్టరీ స్థాపిస్తుంది. దేశంలో నెలకొల్పే మొదటి చేతిగడియారాల ఫాక్టరీ ఇది.

ఫ్రెంచి సంస్థలు ఫాక్టరీ నిర్మాణానికి కలసిన సాంకేతిక సహకారం అందజేయనున్నవి. పైగా భారతీయ సంస్థ లోపలగం హాటాలు తీసుకొని, ఫాక్టరీ స్థాపనకు, విదేశాలనుంచి దిగుమతి చేసే యంత్రపరికరాల కొనుగోలుకు అవసరమైన ద్రవ్యం అంతా సమకూర్చగలవు.

జపాన్, తూర్పు జర్మనీ మున్నగు దేశాల సహాయ సహకారాలతో దేశంలో చేతిగడియారాలు నిర్మించే కర్మాగారాలు మరికొన్ని స్థాపించే పథకాలనుకూడా భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నది. కేంద్ర పారిశ్రామిక శాఖ మంత్రి శ్రీ మనూభాయ్ షా ఇటీవల రష్యా, జపాన్ దర్శించివచ్చారు. భారత దేశంలో ప్రభుత్వస్వామిక రంగంలో చేతిగడియారాల ఫాక్టరీ నెలకొల్పడానికి సహాయం చేయడానికి ఆ దేశాలు కొన్ని ప్రతిపాదనలు చేసినవి.

ఫ్రెంచి సంస్థల సహకారంతో నెలకొల్పే ఫాక్టరీ పాలుకు దాదాపు ఒక లక్ష చేతిగడియారాలు తయారుచేస్తుంది. ఈ పథకాన్నమనుసరించి ఒక షిఫ్టులోనే అయిదు సంవత్సరాల కాలంలో పాలుకు మూడు నుంచి మూడున్నర లక్షల చేతిగడియారాలు తయారుచేయడం జరుగుతుంది.

1957 వ సంవత్సరం మధ్యలో చేతిగడియారాల దిగుమతిని నిషేధించే పర్యంతం పాలుకు దాదాపు 20 లక్షల చేతిగడియారాలు దిగుమతి అవుతూ ఉండేవని అంచనా వేశారు.

చేతిగడియారాల భాగాలను అధికంగానే ప్రారంభంలోకూడా ఈ ఫాక్టరీలో తయారు చేయడం జరుగుతుంది. అయిదు సంవత్సరాలలో కొన్ని భాగాలను మాత్రమే దిగుమతిచేస్తూ అత్యధిక సంఖ్యాకమైన భాగాలను దేశంలో నే తయారుచేయడం అవుతుంది. ఈ ఫాక్టరీలో స్త్రీలు పురుషులు ఉపయోగించే చేతిగడియారాలు తయారుచేస్తారు. వాటిలో అధికసంఖ్యాకమైనవి 'పుల్ లీవర్' రకానికి చెందినవి. భారతీయ సాంకేతిక పనివారికి ఫ్రెంచి ఫాక్టరీలలో శిక్షణగరపుతారు. ప్రారంభంలో కొందరు ఫ్రెంచి నిపుణులు భారతదేశంలో చేతిగడియారాల తయారీకి తోడ్పడతారు.

సియుంతల నియామకం: కార్యవర్గానికి అధికారం

త్రివేంద్రం, జూన్ 24: కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని అధికారంనుంచి తొలగించటానికి సాగుతున్న ఉద్యమంలో కాంగ్రెసు ప్రవేశాన్ని ఆమోదిస్తూ కేరళ ప్రదేశ్ కాంగ్రెసు ఇవ్వాళ తీర్మానించింది. ఉద్యమాన్ని జయప్రదంగా కొనసాగించటానికి అవసరమైన చర్యలన్నీ తీసుకొనవలసిందిగా ఈ తీర్మానంలో కార్యవర్గాన్ని కోరారు. ఉద్యమం తీవ్రతరమై అత్యవసరపరిస్థితి ఏర్పడినప్పుడు ఉద్యమ నిర్వహణకు నియంతలను నియమించే అధికారంకూడా కార్యవర్గానికి ప్రదేశ్ కాంగ్రెసు ఇచ్చింది.

ఇవ్వాళ ఉదయం ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ 90 నిమిషాలసేపు ప్రదేశ్ కాంగ్రెసు సమావేశంలో ప్రసంగించారు.

ఆయన చెప్పినది విన్నమీదట ఈ తీర్మానంచేశారు. తీర్మానం ఆమోదించినప్పుడు నెహ్రూ సమావేశంలో లేరు. వెళ్లిపోయారు.

తిరువనంతపురం, జూన్ 24: ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు ఉదయం కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం సమావేశంలో ఉపన్యసించారు.

ఉదయం 9-30 కు ఆయన కాంగ్రెస్ భవనానికి వచ్చారు. 11 గంటలదాటిన తర్వాతి రాజభవనానికి తిరిగి వెళ్ళారు.

దీనికిముందు శ్రీ నెహ్రూ కాస్త లిక్కు బిమ్మప్పలను కలుసుకొని మాట్లాడారు.

బిమ్మప్పలు ప్రధానికి ఒక విజ్ఞాపనం సమర్పించారు. ప్రభుత్వంపై ప్రస్తుతం జరుగుతున్న ఆందోళన 'ప్రజా వెల్లువే'ననీ, ప్రజలలో అన్నివర్గాలూ, ప్రజాస్వామిక పక్షాలన్నీ ఇందులో పాల్గొంటున్నాయనీ వారా విజ్ఞాపనంలో తెలిపారు.

ప్రధానితో 45 నిమిషాలసేపు మాట్లాడి వచ్చినతర్వాత వారొక ప్రకటన చేశారు. ప్రధానమంత్రి తమ విజ్ఞాపనాన్ని చదివారనీ, కొన్ని అంశాలగురించి, ముఖ్యంగా విద్యాసమస్యను గురించి, స్పష్టం చేయవలసిందనీ కోరారనీ, తాము తమ వాదాన్ని వివరించామనీ ఆ ప్రకటనలో వుంది.

కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీబోర్డు చర్చ

కేరళ పరిస్థితిని గురించి చర్చించేందుకు కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీబోర్డు 26 వ ఢిల్లీలో సమావేశం కానున్నదట.

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం రేపు, మధురలో కాక, తిరువనంతపురంలో సమావేశమై కేరళ పరిస్థితిని గురించి చర్చించబోతున్నది.

ప్రజా సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గంకూడా రేపటికాలమే కోయంబత్తూరులో సమావేశమై కేరళలో పరిస్థితిని చర్చించబోతున్నది.

భారతదేశానికి రష్యా కొత్త రాయబారి

న్యూఢిల్లీ, జూన్ 23: భారతదేశంలో రష్యారాయబారిగా కొత్తగా నియుక్తులైన శ్రీ ఇవాన్ అలెగ్జాండ్రోవిచ్ చెర్నిచెవ్ ఈ వేళ ఢిల్లీ చేరారు.

భారత్-నేపాల్ సంబంధాలు

కొయిరాలాపై అప్పుడే ప్రతికూలపక్షాల దాడి

ఖాట్మాండూ, జూన్ 23: ప్రధాని శ్రీ బి. పి. కొయిరాలా తటస్థ విధానాన్ని విడనాడి, నేపాలును భారతదేశానికి 'ఉపగ్రహ రాజ్యం'గా తయారు చేస్తున్నారని నేషనల్ డెమొక్రాటిక్ ఫ్రంట్ విమర్శిస్తోంది.

డాక్టర్ కె. ఐ. సింగ్, శ్రీ తిర్కా ప్రసాద్ ఆచార్య, శ్రీ ఆర్. ఎన్. శర్మలు వామపక్షాలు గాగల మూడు ప్రతికూలపక్షాలూ కలిసి ఈ ఫ్రంటును ఏర్పర్చాయి. ఈ ఫ్రంటు సమావేశం నిన్న ఇవ్వాళ ఇక్కడజరిగింది. ప్రధాని పై పై ఆరోపణ చేస్తూ ఈ సమావేశంలో ఒక తీర్మానం చేశారు.

శ్రీ కొయిరాలా భారతి ప్రధాని శ్రీ నెహ్రూతో కలసి ఇటీవల చేసిన ప్రకటనలో వెల్లడించిన అభిప్రాయాలను ఈ తీర్మానంలో తీవ్రంగా విమర్శించారు.

భారతదేశం కోరినప్రకారం గండకీ నదిపై బరాజ్ కట్టటానికి నేపాల్ ప్రభుత్వం అనుమతిస్తే చట్టసమ్మతమైన మార్గాలలో పోరాటాలు ప్రారంభిస్తామనికూడా ఈ ఫ్రంటు తీర్మానించింది.

ఇక్కడి భారత రాయబారి కార్యాలయంలోని వాణిజ్య ఉద్యోగులను తొలగించాలని కూడా ఫ్రంటు కోరింది.

డాక్టర్ సింగ్ ఇవ్వాళ నేపాల్ సుప్రీం కోర్టులో, ఇటీవల ఇక్కడ జరిగిన జనరల్ ఎన్నికలు చెల్లవని ప్రకటించవలసిందిగా ఒక పిటిషన్ దాఖలు చేశారు.

అగస్టు 26 న రోడ్‌రవాణా సంస్థ కార్మికుల సమ్మె

హైదరాబాదు, జూన్ 23: ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్ సిబ్బంది ఆగస్టు 26 వ తేదీన తమ కోర్కెలను నెరవేర్చనందుకు అసమ్మతిగా ఒకరోజు సమ్మె చేయాలని నిశ్చయించారు. జీతాలు పెంచాలని, ఉద్యోగ పరిస్థితులను చక్కబర్చాలని కార్మికులు కోరారు.

రోడ్డురవాణా కార్పొరేషన్ సిబ్బంది వార్షిక సమావేశం నిన్నటితో పూర్తి అయింది.

సమావేశానంతరం పత్రికలకు విడుదల చేసిన తీర్మానంలో తగాదాను సామరస్యంగా పరిష్కరించుకొనుటకు తాము మెప్పదూరిద్దామేనని తెలియజేశారు.

రవాణా కార్మికుల జాతీయ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు శ్రీ టి. బి. విఠల్ రావు మాట్లాడుతూ పంపవర్తి ప్రణాళికల విజయానికిఅత్యవసరమైన రవాణా పరిశ్రమను జాతీయం చేసే సందర్భంలో కేంద్ర ప్రభుత్వం మండకొడిగ వ్యవహరిస్తున్నారన్నారు.

దేశంలోని దాదాపు 4 లక్షల మంది రవాణా కార్మికుల హక్కులు రక్షించుకు శాసనం చేయటం అవసరం అనీ, ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్ ఉద్యోగుల కోర్కెలను అధికారులున్నిస్తారని ఆశిస్తున్నామని శ్రీ విఠల్ రావు చెప్పారు.

వల్లభాయ్ విద్యాపీఠం మూసివేత

విద్యార్థుల ప్రదర్శన పర్యవసానం

అహమ్మదాబాదు, జూన్ 24: వసతి గృహాలలో భోజన సదుపాయాలను బాగుపరచాలని కోరుతూ సోమవారం రాత్రి 400 మంది విద్యార్థులు, చారుతర్ విద్యామండలి అధ్యక్షుడు హెచ్. ఎం. పాటిల్ గృహం ఎదుట జరిపిన ప్రదర్శనల ఫలితంగా, వల్లభాయ్ విద్యాపీఠానికి (విశ్వవిద్యాలయం) చెందిన బిగుకళాశాలలను నిరవధికంగా మూసివేశారు.

చారుతర్ విద్యామండలి, విశ్వవిద్యాలయంలోని కళాశాలలను, విద్యార్థి వసతి గృహాలను నిర్వహిస్తోంది.

సోమవారం రాత్రి 400 మంది విద్యార్థులు శ్రీ పాటిల్ ఇంటివద్దకు వచ్చి నినాదాలు చేశారనీ, అప్పుడు ఆయన బయటకు రాగా విద్యార్థులు రాళ్ళు విసిరారనీ శ్రీ పాటిల్ అంతరంగికి కార్యదర్శి చెప్పారు. విద్యార్థులు శ్రీ పాటిల్ చెబుతున్న ఊరడింపు మాటలను లక్ష్యం చెయ్యకుండా ఇంటి అవరణలోకి చొరబడి కొన్ని విగ్రహాలను, కిటికీలను అద్దాలను పగులకొట్టారని ఆయన ఆరోపించారు. ఒక గంట తరువాత ఆనంద్ నుంచి పోలీసులు రాగానే విద్యార్థులు చెదిరిపోయారని చెప్పారు.

ఈ ప్రదర్శన సందర్భంలో విశ్వవిద్యాలయంలోని పాలిటెక్నిక్ ప్రధాన అధ్యాపకునకు స్వల్పమైన గాయాలు తగిలాయని శ్రీ పాటిల్ కార్యదర్శి చెప్పారు.

పోలీసులు 60 మంది విద్యార్థులను అరెస్టు చేశారు. తిరిగి కళాశాలలు తెరిచే వరకు వసతి గృహాలు విడిచి వెళ్ళవలసిందిగా, వాటిలో ఉన్న 2000 మంది విద్యార్థులలో అధిక సంఖ్యాకులను అధికారులు ఆదేశించారు.

విశ్వవిద్యాలయం వద్ద పోలీసులు కాపలా ఉన్నారు. పరిస్థితులు ఇప్పుడు అదుపులోనే ఉన్నాయి.

పర్షియానుంచి రష్యా పత్తిసాది బహిష్కరణ

టెహరాన్, జూన్ 23: దేశానికి సర్వాధికారి మైన కార్యకలాపాలలో పాల్గొన్నందున, పర్షియా అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకొన్నందుకు ఇక్కడి సోవియెట్ రాయబార కార్యాలయంలో సమాచారశాఖాధికారిగ ఉన్న శ్రీ పెమొజోరోవ్ పాపూరి చెంబోవ్‌ను పర్షియానుంచి బహిష్కరించినట్లు దేశప్రజల సంస్థ నేడు ప్రకటించింది. ఈ సోవియట్ అధికారి నిన్న పేర్లు లండన్‌లో రష్యాసబయలు దేరి వెళ్ళారు.

సోవియట్ యూనియన్ పత్రికల ద్వారా రేడియోద్వారా పర్షియాపై సాగిస్తున్న ప్రచారయుద్ధం గురించి విస్తృతార్థప్రసక్తికి ఫిర్యాదుచేసే అధికారాలు పరిశీలించమని ఉపదేశాంగ మంత్రి శ్రీ జలాలీ అబ్బాను ఆదేశించినట్లు పత్రికారాజు నేడు పత్రికా విలేఖరులతో చెప్పారు.

అస్సాంలోని కలోల ప్రాంతాలు

షిల్లాంగ్, జూన్ 23: ఖాసీ-జైంతియా హిల్స్ జిల్లాలోని జోవాయ్ ప్రాంతాన్ని, కాచార్ జిల్లాలోని పిల్చార్, రిమాంజీ ప్రాంతాలను "కలోల ప్రాంతాలు"గా మరో రెండు నెలలపాటు పరిగణిస్తున్నట్లు ఈ వేళ గవర్నర్ ప్రకటించారు.

గంటల పంచాంగం

వికారినామ సం॥ జ్యేష్ఠ బ॥ పంచమి 1959 సం॥ జూన్ 25 గురువారం ఉ॥ పంచమి 14-11 శనిష్ఠ 8-34 వర్జ్యం 15-55 ల 17-38 కు.
బ॥ షష్ఠి జూన్ 26 శుక్రవారం ఉ॥ షష్ఠి 14 11 తదిగిమం 9-5 వర్జ్యం 15-50 ల 17-61 కు.

ఆంధ్రపత్రిక

ఒకవేళయిన దొరకనిదిక
పరవరి యుపాయము తన మనంబున కగు దా
నొకటుకు నది పేయుకునికి
పరాయణము పరమదరిద్రమాల తెల్లన్
(మహాభారతము)

వికారినామ సం॥ జ్యేష్ఠ బ॥ పంచమి
గురువారం

సమాజవికాస కృషి

సమాజవికాస కార్యకలాపం గ్రామపునరుజ్జీవనానికై సాగిస్తున్న ఉద్యమం. ఇది గ్రామస్థాయిలో అధికార, అనధికార వర్గాల సమాన ప్రాతినిధ్యంతో, ఉత్సాహంతో కలిసి పనిచేయడానికి వీలున్న ఉద్యమం. ఈ కార్యక్రమం ఏవిధంగా కొనసాగుతున్నదీ ప్రణాళికా సంఘానికి సంబంధించిన ప్రత్యేక పరిశీలక సంఘం సమీక్షించి ఈ మధ్య ఆరవ వార్షికనివేదిక ప్రకటించింది. ఒక నిర్ణీతమైన పథకాన్ని అనుసరించి, ఏకోన్ముఖమైనకృషి సాగించినప్పుడే ఏ కార్యక్రమంలోనైనా లక్ష్యం సిద్ధించే వీలుంటుంది. ఈవిధమైన లక్ష్యమూ, ఏకోన్ముఖకృషీ ఇవి రెండూ సమాజవికాస కలాపంలో లోపిస్తున్నవేమో నని పిస్తుంది. ఉద్యమం బహువిధ లక్ష్యాలతో కూడినది కావడం ఇందుకు ఒక కారణంకావచ్చు; గ్రామ ప్రజా బాహుళ్యంలో ఉత్సాహ లోపం మరొక కారణమై వుండవచ్చు.

దేశంలో ఈ ఉద్యమం ఏవిధంగా సాగుతున్నదీ ఇదివరలో శ్రీ బల్వంతరాయ్ మెహతా సంఘం శ్రద్ధగా పరిశీలించి ఒక సమగ్రమైన నివేదిక ప్రకటించింది; వికేంద్రీకరణ ఆవశ్యకతను వివరిస్తూ విలువైన సిఫార్సులుకూడా చేసింది. అన్ని రాష్ట్రప్రభుత్వాలు ఆ ప్రతిపాదనలను ఆమోదించడం జరిగింది. గ్రామాభివృద్ధిసంఘాలను పటిష్ఠంచేయడానికీ, స్థానికాభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో పంచాయతీలకు ఎక్కువ అధికారాలు ఇవ్వడానికీ చర్యలు తీసుకుంటున్నారు. అయినప్పటికీ పరిస్థితి ఏమంత ఆశాజనకంగా లేదనే ప్రొఫెసర్ డి. ఘోష్ అధ్వర్యంక్రింద పనిచేసిన పరిశీలక సంఘంవారి వార్షికనివేదిక స్పష్టపరుస్తున్నది. సమాజవికాస సాధన మొదలైన కార్యక్రమం అమలు జరపవలసిన సంఘాలలో 'బృందభావం' పూర్తిగాలోపించినట్లు, ఆయా సంఘాలలో అధికార సభ్యులు ప్రదర్శిస్తున్నంత శ్రద్ధగాని, ఆసక్తిగాని అనధికార సభ్యులు చూపడం లేదని ఈ పరిశీలకులు ప్రకటిస్తున్నారు. అధికారులు తమ విధి బాధ్యతలను నిర్వహించకతప్పదు; ఉద్యోగులు కేవలం గిరిగీచినట్లు తమ భాధ్యతలను నిర్వహించినంత మాత్రాన ప్రయోజనమూవుండదు; తాము చేస్తున్న కృషిలో భాగస్వాములనే భావాన్ని గ్రామీణులలో ఉత్సాహపర్చినవలసి వుంటుంది.

అభివృద్ధి సంఘాల సమావేశాలకు అనధికార సభ్యులు హాజరేకారట; తమ కార్యకలాపానికి కావలసిన డబ్బు నుంజూరు చేసుకు కేటాయింపు కూడా శ్రద్ధ చూపరట. అనుకున్న పనులు సరిగా కొనసాగక కేటాయించిన డబ్బులో మూడోవంతుకూడా వినియోగమే కావడం లేదట. దీన్నిబట్టి ఈ కార్యక్రమం పట్ల ఎంత నిరుత్సాహం వ్యాపించి వున్నదో గ్రహించవచ్చు. ఖర్చుచేసిన డబ్బు ఎంతవరకు సద్వినియోగ మవుతున్నదన్న సందేహం వున్నప్పుడు, ఖర్చుకాని డబ్బు విషయమై బెంగ అనవసరం. తాము అధికారులమనే విషయం మరచి, గ్రామీణులతో కలిసి మెలిసి పనిచేయగలిగినప్పుడే వారిలో కొంతవరకైనా ఉత్సాహం రేకెత్తించే అవకాశం ఏర్పడుతుంది. కోట్ల కొద్దీ డబ్బు ఖర్చవుతున్న ఈ సమాజవికాసాది కార్యకలాపాన్ని ప్రభుత్వం తిరిగి సమగ్రంగా పరిశీలింపచేసి నూతన దృక్పథాన్ని ప్రవేశపెట్టడం అవసరమేమో అనిపిస్తున్నది.

అస్సాంలో నూనె అన్వేషణ తగదా

గౌహతి, జూన్ 23: అస్సాంలో నూనెకొరకు అన్వేషణ సాగించడానికి అస్సాం నూనెసంస్థకు మినహాయింపు మరి ఎవరికీ అనుమతి ఇవ్వరాదని ఎందువల్ల నిషేధించరాదో వివరించమంటూ ఆ సంస్థ రిట్ దరఖాస్తు దాఖలుచేయగా అస్సాం హైకోర్టు నిన్న అస్సాం ప్రభుత్వానికి కేంద్రప్రభుత్వానికి నోటీసు జారీచేసినది.

నూనె, ఇంధనవాయువు సంఘం ఇటీవల కొందరు సోవియేట్ నిపుణుల సహాయంతో శివసాగర్ ప్రాంతంలో నూనెకొరకు అన్వేషణ ప్రారంభించినది.)

రిట్ దరఖాస్తులో ఇలా పేర్కొన్నారు: అస్సాంలోయలో నూనెకొరకు ఇంధనవాయువు కొరకు అన్వేషణ సాగించడానికి అస్సాంప్రభుత్వం లోగడ అస్సాం నూనెసంస్థకు అనుమతి ఇచ్చినది. 1954 అక్టోబరు వరకు ఈ అనుమతి కాలపరిమితి పొడిగిస్తూ వచ్చారు. అసంస్థ బ్రిటన్‌నుంచి, ఇతర యూరోపుదేశాలనుంచి నిపుణులను రప్పించి అన్వేషణ సాగించినది. దాదాపు 70 లక్షల రూపాయలు ఖర్చు పెట్టినది. విలువఅయిన వివరాలు సేకరించినది. అనుమతి షరతులననుసరించి ఆ ప్రాంతంలో అన్వేషణ సాగించడానికి తిరిగి అనుమతిపొందే హక్కు సంస్థకు ఉన్నది. అందుకు 1954 అక్టోబరులోగా 15 దరఖాస్తులు పెట్టకొనగా శివసాగర్ ప్రాంతంతో కలుపుకొని 11 సంవత్సరాలలో అనుమతి నిరాకరించారు. నాలుగు దరఖాస్తులు మంజూరుచేశారు. 1959 మే ఆఖరివరకు ఈ సందర్భంలో రాయబారాలు నడిచినవి. జూన్ 9వ తేదిని నూనె ఇంధనవాయువు సంఘం అన్వేషణ ప్రారంభించినది. కనుక ఈ దరఖాస్తు పెట్టకొనడమైనది.

శివసాగర్ ప్రాంతం మినహాయించి మరి ఏ ప్రాంతంలోను నూనె అన్వేషణ సాగించరాదని, ఇంకఅనుమతులు ఇవ్వరాదని ప్రతివాదులను నిషేధిస్తూ హైకోర్టు తాత్కాలికంగా ఉత్తర్వు చేసినది.

ఇరాక్ ప్రధాని హత్యకు కమ్యూనిస్టుల కుట్ర

30 మంది ఉద్యోగుల అరెస్టు

లండన్, జూన్ 23: ఇరాక్ ప్రధాన మంత్రి కేజర్ జనరల్ అబ్దుల్ కరీం కాశీంను హత్య చేయాలని కమ్యూనిస్టులు పన్నిన మరో కుట్ర బయటపడినట్లు తెలుసు తెలిపినది ఈజిప్టు వార్తాసంస్థ నిన్న రాత్రి ప్రకటించింది.

ఈ కుట్ర కారణంగా 30 మందికి పైగా ప్రభుత్వోద్యోగులను అరెస్టుచేశారనీ, వీరిలో సైన్యంలోని ప్రముఖ కమ్యూనిస్టు కర్నల్ తౌఫీక్ షేక్ అహ్మద్ కూడా ఉన్నాడనీకూడా ఈ ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రిని హత్యచేసి, ప్రభుత్వాన్ని పడగొట్టి అహ్మద్ నాయకత్వంలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని నెలకొల్పాలని యీ ఉద్యోగులు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు.

దేశంలో కమ్యూనిజాన్ని అణగద్రొక్కడానికి తీసుకోవలసిన చర్యలను గురించి శ్రీ కాశీం ఉన్నతి సైనికోద్యోగులతో సంప్రదింపులు జరుపుతున్నారనికూడా ఈ ప్రకటన తెలుపుతోంది.

ఇరాక్‌లో కమ్యూనిస్టుల కుట్ర ఒకటి బయటపడిందని ఇదివరలో కైరో పత్రిక ప్రచురించిన వార్తను బాగ్దాద్‌లోని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఖండించారని గార్డియన్ విలేకరి తెలియజేస్తున్నాడు.

పెద్ద బ్యాంకులనైనా జాతీయం చేయాలి

హైదరాబాదు రిజర్వు బ్యాంకు ఉద్యోగుల సంఘాధ్యక్షుని వాదం

హైదరాబాదు, జూన్ 21: షెడ్యూల్డుబ్యాంకులు పెద్ద పెద్ద డిపాజిటు మొత్తాలను వాయిదా వ్యాపారంలో వినియోగిస్తున్నందున కనీసం పెద్దబ్యాంకులను ప్రధానమైన బ్యాంకులను జాతీయంచేయటం అవసరం అని భారతీయ రిజర్వుబ్యాంకు హైదరాబాదు శాఖ ఉద్యోగులసంఘం అధ్యక్షుడు శ్రీ రాజీ బహదూర్ గౌడ్ చెప్పారు.

ఆ సంఘం తృతీయ వార్షికోత్సవ సందర్భంగా ఆదివారం ఇక్కడ ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ఇలా అన్నారు. ఆ సంస్థ బ్రిటన్‌నుంచి, ఇతర యూరోపుదేశాలనుంచి నిపుణులను రప్పించి అన్వేషణ సాగించినది. దాదాపు 70 లక్షల రూపాయలు ఖర్చుపెట్టినది. విలువఅయిన వివరాలు సేకరించినది. అనుమతి షరతులననుసరించి ఆ ప్రాంతంలో అన్వేషణ సాగించడానికి తిరిగి అనుమతిపొందే హక్కు సంస్థకు ఉన్నది. అందుకు 1954 అక్టోబరులోగా 15 దరఖాస్తులు పెట్టకొనగా శివసాగర్ ప్రాంతంతో కలుపుకొని 11 సంవత్సరాలలో అనుమతి నిరాకరించారు. నాలుగు దరఖాస్తులు మంజూరుచేశారు. 1959 మే ఆఖరివరకు ఈ సందర్భంలో రాయబారాలు నడిచినవి. జూన్ 9వ తేదిని నూనె ఇంధనవాయువు సంఘం అన్వేషణ ప్రారంభించినది. కనుక ఈ దరఖాస్తు పెట్టకొనడమైనది.

శివసాగర్ ప్రాంతం మినహాయించి మరి ఏ ప్రాంతంలోను నూనె అన్వేషణ సాగించరాదని, ఇంకఅనుమతులు ఇవ్వరాదని ప్రతివాదులను నిషేధిస్తూ హైకోర్టు తాత్కాలికంగా ఉత్తర్వు చేసినది.

ప్రావిడెంటు ఫండ్ బకాయి

ఎక్స్‌ప్రెస్ న్యూస్‌పేపర్సు రిట్ దరఖాస్తు

మద్రాసు, జూన్ 22: ఉద్యోగుల ప్రావిడెంటుఫండ్ చట్టం, మద్రాసు దినపత్రికల న్యూస్‌పేపర్లమీద ఎల్లాంటివిధ్య తీసుకొనుటకు వీలులేకుండా రీజియనల్ ప్రావిడెంటు కమిషనర్ను, మద్రాసు కలెక్టరును నిరోధించగోరుతూ వచ్చిన రిట్ అర్జీని న్యా॥ ఎస్. రామచంద్ర అయ్యంగార్ దాఖలు చేసుకున్నారు. ఈ అర్జీ ప్రావిడెంటు ఫండ్ కింద తాత్కాలికంగా 9,29,913 లకు సంబంధించినదని వుంది.

ప్రతివాదులు ఎల్లాంటి దర్యాప్తు తీసుకొనుటకు వీలులేకుండా తాత్కాలికి ఇన్‌జంక్షన్ మంజూరుచేసి న్యాయమూర్తి మూడువారాల నోటీసు వుత్తర్వు చేశారు.

అర్జీదారుని కంపెనీలో ప్రావిడెంటు ఫండు చట్టం అమలులోకి గాకపూర్వం ఒక ప్రావిడెంటు పథకం అమలులో వుండేది. ప్రావిడెంటు చట్టంనుండి మినహాయింపు ఇవ్వవలసిందనే కోర్కెను కేంద్ర ప్రభుత్వం నిరాకరించారు. మొదటి ప్రతివాది 1958 ఆగస్టు 31 వరకు వున్న నిల్వను బదిలీచేసి ఇకముందు చెల్లించవలసిన మొత్తాలను నేటుబ్యాంకులో ప్రావిడెంటుఫండు కొతాకు జమకట్టాలని అర్జీదారుని కోరారు.

అర్జీదారుని కంపెనీకి చట్టమును వర్తింపజేయటానికి పూర్వం ప్రావిడెంటుఫండ్ ట్రస్టీలు అర్జీదారునికి రు. 9,50,000 అప్పుగా ఇచ్చారు. దీనికి ప్రామిసరీనోటు, స్థిరాస్తితనఖా కూడా ఏర్పాటుచేశారు. వడ్డీ 4½% గా నిర్ణయించారు. ప్రావిడెంటుఫండు కమిషనరు నుండి ఆదేశం రాగానే ట్రస్టీల సంఘం రు. 8 లక్షల 92 వేల విలువగల ప్రభుత్వపత్రాలను దాదాపు రు. 2 లక్షల నగదును ప్రభుత్వపరం చేశారు. అర్జీదారుని ప్రామిసరీనోటును, తాకట్టు పత్రాలను కూడా వప్పగించారు. తనిఖీవిడిపిలు మొత్తానికి అర్జీదారునికి సంవత్సరం గడువు ఇచ్చివున్నారు. దరిమిలా మొదటి ప్రతివాది (ప్రావిడెంటు కమిషనర్) ప్రావిడెంటు ఫండు మొత్తాలను చెల్లించవలసి వచ్చినప్పుడల్లా నగదులో చెల్లిస్తూ వుండవలసిందిగా అర్జీదారునికి చెప్పారు.

ఇది ఇల్లావుండగా బకాయి మొత్తం రు. 9,29,913 లకు కట్టవలసిందంటూ కమిషనర్ నుండి వుత్తరం వచ్చిందనీ దీని వలనఅసలు బాకీస్వభావం మారిపోతోందనీఅర్జీలో తెలుపుకున్నారు. ఇది అప్పుకాదు బకాయేనని కమిషనర్ నిర్ణయించి కఠిన చర్య తీసుకుంటామని చెప్పారు. దరిమిలా రెండవ ప్రతివాది నుండి (మద్రాసు కలెక్టరు) డిమాండు నోటీసు పంపారు. ఈ నోటీసు చర్యలు అధికార రహితం, అక్రమం, అశాస్త్రీయం అనికూడా అర్జీలో వుంది.

ఐర్లండు ప్రధానిగా శ్రీ డీ వేలీరా ఎన్నిక

డబ్లిన్, జూన్ 23: శ్రీ డీ వేలీరా ఐరిష్ రిపబ్లిక్ ప్రధాన మంత్రిగా పార్లమెంటు దిగువ సభ (డాల్) శేషరాత్రి ఎన్నుకొన్నది. ఆయనకు అనుకూలంగా 75 మంది సభ్యులు, ప్రతికూలంగా 51 మంది ఓటు చేశారు.

కేరళలో ఉద్యమం విరమించాలి

గణతంత్రపరిషత్ తీర్మానం

జుబ్బుల్పూర్ (ఒరిస్సా), జూన్ 22: ప్రతిపక్షాలు, కేరళలో ప్రారంభించిన ఉద్యమాన్ని వెంటనే ఉపసంహరించాలని గణతంత్రపరిషత్తు తీర్మానించింది.

ఈ ఉద్యమం అవ్యవస్థనీ, ప్రజాస్వామ్య విరుద్ధమనీ పేర్కొంటూ వెంటనే దీనిని విరమించ వలసినదిగా కోరుతూ పరిషత్తు తమ వార్షిక సమావేశంలో ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ధర్మశాస్త్రం ప్రకారం కేరళలో నెలకొన్న ప్రభుత్వాన్ని తొలగించటానికి ప్రతిపక్షాలు అనుసరిస్తున్న పద్ధతులు ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు విరుద్ధమనీ, భారతదేశంలో ప్రజాస్వామ్యం అభివృద్ధికి దెబ్బఅనీ యీ తీర్మానంలో ఉంది.

ఈ సమావేశానికి పరిషత్తు అధ్యక్షుడు శ్రీ సి. కె. దేవ్ అధ్యక్షతి వహించారు. ఒరిస్సా ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఆర్. యన్. సింగ్ దేవ్ పభృతులు హాజరైనారు.

హైదరాబాదులో పెద్ద ధనికుని అరెస్టు

డబ్బు పట్టి 'రమ్మా' అడుగుతున్న సందర్భంలో

హైదరాబాదు, జూన్ 22: మంచి ధనవంతుడైన సేఠ్ గోవర్ధనను మరో ఆరుగురిని అసిస్టెంటు పోలీసు కమిషనర్ శ్రీ పెద్దారెడ్డి గత శనివారంరాత్రి గౌలిగూడాలో జూదం చట్టంక్రింద పట్టుకున్నారు. అరెస్టు అయిన వారిని దరిమిలా జామీనుమీద వదిలిపెట్టారు.

గౌలిగూడాలోని సేఠ్ గోవర్ధన్ ఇంటో డబ్బుపెట్టి రమ్మీ ఆడుతూ ఉంటే పోలీసులు అకస్మాత్తుగా దాడి చేసి యీ ఏడుగురిని పట్టుకున్నారు. అసిస్టెంటు కమిషనర్ కౌంటర్లను, డబ్బును స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు అయినవారిలో రామయ్య, లడ్డామల్, బలీ బీర్, అహమ్మద్ అలీ, కమారీలాల్, చగన్‌లాల్ వున్నారు.

పంజాబ్ మంత్రిపై ఆరోపణల దర్యాప్తు

నిటివనరులశాఖ ముఖ్యమంత్రికైవశం

చండీఘర్, జూన్ 22: పంజాబ్ నీటివనరులమంత్రి సర్దార్ ట్యాన్‌సింగ్ రారావాలా తన పాలంలోని గొట్టపుబావిని నీటివనరుల శాఖకు అమ్మివారనీ మంత్రికి లాభం చేకూర్చేటందుకు ఆశాఖ ఆ బావిని కొన్నదనీ వచ్చిన ఆరోపణగురించి ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ దర్యాప్తు చేయిస్తున్నారు.

ఇందువల్ల రారావాలా చూస్తున్న నీటివనరుల శాఖను ఇవ్వాళే ముఖ్యమంత్రి తమచేతులలోకి తీసుకొన్నారు. రారావాలా ఇందుకు సమ్మతించారు. ఇప్పుడు రారావాలా చేతుల్లో ఒక్క సమాజవికాస శాఖ మాత్రమే వుంటుంది.

నిష్పాక్షిక దర్యాప్తు

కావాలని రారావాలా

తమపై వచ్చిన ఆరోపణల గురించి దర్యాప్తును ప్రభుత్వోద్యోగులచేతకాక హైకోర్టుజడ్జిచేతనో, కాంగ్రెస్ అధిష్ఠానవర్గంచేతనో జరిపించాలని రారావాలా ఒక ప్రకటనచేశారు.

నీటివనరులు, విద్యుచ్ఛక్తి శాఖను ముఖ్యమంత్రిపరం చేయటానికి తాము ఒప్పుకున్నారన్నమాట నిజం కాదని కూడా ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

కేరళలో మరో 2 జిల్లాలలో పాఠశాలలు ప్రారంభం

పికెటింగ్ సందర్భంలో 1250 మంది అరెస్టు

తిరువేంద్రం, జూన్ 23: ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలవద్ద, బస్సులవద్ద పికెటింగ్ చేసినందుకు కేరళ రాష్ట్రం వివిధ ప్రాంతాలలోనా నేడు 1250 మందికి పైగా అరెస్టు చేశారు.

తిరుచూర్, కొయిలాండ్ జిల్లాలలో చాలా పాఠశాలలను నేడు తెరచినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

తిరుచూర్ జిల్లాలో నేడు అధికంగా అరెస్టులు జరిగాయి. ఇక్కడ 200 మందిని అరెస్టుచేశారు. ఇతర జిల్లాల వివరాలు: తిరుచూర్-186 కొయిలాన్-179; అలెప్పీ-151; కన్నూర్-165; కోజికోడ్-109; ఎర్నాకులం-89; కొట్టయం-146.

పాఠశాల భవనం గోడలో నాటుబాంబులు

తిరుచూర్ లోని ఒక పాఠశాలభవనం గోడకన్నాలలో రెండు నాటుబాంబులు దొరికాయని కూడా ప్రభుత్వం ప్రకటించింది.

పాఠశాలలను తెరచినట్లు ప్రభుత్వం చేసిన ప్రకటన ఇల్లా ఉన్నది: కొయిలాన్ జిల్లాలోని 590 లోను 87 పాఠశాలలను మాత్రం మూసివేసి ఉంచారు. తిరుచూర్ జిల్లాలోని 379 లోను 81 పాఠశాలలను తెరవలేదు.

ప్రైవేట్ పాఠశాలలబంద్

కొయిలాన్ నగరంలో ఉన్న 22 ప్రైవేట్ పాఠశాలలలో వేటిని తెరవలేదు. మిగిలిన ఒక అప్పర్ ప్రైమరీ రెండు లోయర్ ప్రైమరీ పాఠశాలలను మాత్రం తెరచారు. తిరుచూర్ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలను చాలవరకు మూసివేసి ఉంచారు. తెరచిన పాఠశాలలలో సేవా విద్యార్థులు హాజరు తగినంతగా లేదు. తిరుచూర్ నగరంలో పికెటింగ్ చేస్తున్న 22 మంది విద్యార్థినులను పాఠశాలల వద్దనుండి పోలీసులు తొలగించారు. విద్యార్థులను తొలగించడంలో ఆడ పోలీసుల సహాయాన్ని తీసుకోవందుకు నిరసనగా నగరంలో ఒక పెద్ద ఊరేగింపు జరిగింది.

తిరుచూర్ జిల్లాలో ప్రైవేట్ హైస్కూళ్లు 35 ఉన్నాయి. వీటిలో 28 పాఠశాలలను తెరవలేదని అధికార వర్గాలద్వారా తెలిసింది. ప్రభుత్వ పాఠశాలలు యీ జిల్లాలో 85 ఉన్నాయి వీటి నన్నిటినీ తెరచారు.

హతులు జరిపిస్తున్నట్లు ప్రభుత్వంపై ఆరోపణ

దంగన్నూర్, పాండలం, తిరుచూర్‌లలో యీ మధ్య మూడు హత్యలు జరిగాయనీ గూండాలను పంపడం, పోలీసులచేత కాల్పులు జరిపించడంవంటి దర్యాప్తుల ద్వారా ప్రజలను అణచివేయాలని కమ్యూనిస్టు ప్రభుత్వం ప్రయత్నిస్తోందనీ విమోచన సమరసమితి నాయకుడు శ్రీ మన్నాత్ పద్మనాభన్ ఒక ప్రకటన చేశారు. ఈ చర్యలను విరమించాలని ప్రభుత్వానికి, ఆయన విజ్ఞప్తి చేశారు.

కలెక్టరు కార్యాలయం ముందు నిరశన దీక్ష

కొట్టయంజిల్లా చంగన్నూర్‌లోని సబ్‌కలెక్టర్ కార్యాలయం ముందు శ్రీ యస్. యస్. కృష్ణపిళ్లై నిరశనదీక్ష ప్రారంభించినట్లు సమరసమితి వర్గాల ద్వారా తెలిసింది. అరెస్టుచేసిన వాలంటీర్లను దూరంగా తెలియని ప్రదేశాలకు తీసుకుపోయి, అక్కడ వారిని వదిలిపెడుతున్న అధికారుల చర్యకు నిరసనగా యీ దీక్ష ప్రారంభిస్తున్నారు.

ప్రజాసోషలిస్టుపార్టీ తీర్మానం

ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటానికి పూర్తి సహకారం చేయాలని తమ కార్యకర్తలను కోరుతూ రాష్ట్ర ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గం నేడు తీర్మానించింది.

ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ కంగాచరణ్ సిన్హా, అశోక్ మెహతా ప్రభృతులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ పార్టీ జాతీయ కార్యవర్గం యీ నెల 25వ కోయంబత్తూరులో సమావేశం కానుంది.

ప్రజాస్వామ్య విధానాలను అనుసరించని ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నికలద్వారా సహించవలసిన అవసరంలేదనీ, ప్రస్తుతం కేరళలో అధ్యక్షుని పాలనను ఏర్పాటు చేయవలసివస్తే ప్రజలు కోరితే ఎన్నికలు జరపడం ఉత్తమమనీ శ్రీ అశోక్ మెహతా అన్నారు.

ప్రతిపక్షం ఆవశ్యకత

బెనెగల్ రావారావు హెచ్చరిక

బొంబాయి, జూన్ 23: శ్రీ నెహ్రూ రాజకీయ రంగంనుంచి విరమించినప్పుడు ప్రభుత్వాధికారం కమ్యూనిస్టుల కైవసం కాకుండా వుండాలంటే, ప్రగతిభావాలుగల ప్రజాస్వామిక ప్రతికూలపక్షం ఒకటి అవసరమని రిజర్వుబ్యాంకు మాజీ గవర్నరు శ్రీ బెనెగల్ రామారావు అన్నారు.

దేశంలో ఇటీవలి రాజకీయ, ఆర్థిక పరిణామాలను గురించి ఒకచోట ఉపన్యసిస్తూ శ్రీ రామారావు ఇంకా ఇట్లా అన్నారు.

కాంగ్రెసులో ఇప్పుడే విచ్ఛిన్న వైఖరులు కన్పిస్తున్నాయి. శ్రీ నెహ్రూ రంగంనుంచి విరమించినవారు కాంగ్రెసు రెండుగానో, ఇంకా ఎక్కువగానో చీలిపోతుంది. అది సంభవించినప్పుడు సువ్యవస్థితమైన ప్రజాస్వామ్యపక్షం ఒకటి లేకపోతే శక్తివంతమైన వ్యవస్థగా, అంతర్జాతీయ అనుబంధాలుగల కమ్యూనిస్టుపక్షం ప్రభుత్వాధికారం కైవసం చేసుకోవటానికి గట్టిగా ప్రయత్నిస్తుంది.

కొత్తగా ఏర్పడిన స్వతంత్రపక్షం సరియైన నాయకత్వం క్రందపక్రమంగా వ్యవస్థీకరింపబడితే దేశ రాజకీయాలలో ముఖ్యమైన పాత్ర వహించగలదు.

పటిష్ఠమైన ప్రతికూలపక్షం ఏర్పడటానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఈలోగా కొత్తపార్టీ నిర్మాణాత్మకమైన విమర్శలు చేసి, కాంగ్రెసు మరింత వాస్తవిక దృక్పథం అవలంబించేటట్లు చేయగలిగితే, దేశానికి మేలు చేసిన దవుతుంది. ఈపార్టీ వివాదాల మీద కాక కార్యక్రమాల మీద దృష్టి కేంద్రీకరించటంఅవసరం.

కాంగ్రెస్ ఇటీవలి సంవత్సరాలలో అనుసరించిన విధానాలు, పాటించిన విశేషాలలో కొన్నిటిపట్ల చాలా అసంతృప్తి, ఆశాభంగంకన్పిస్తున్నది. గురదృష్టవశాత్తూ కొన్ని నెలల క్రితం వరకూ ప్రజాభిప్రాయం పత్రికలలో తిరిగినంతగా వెల్లడి కాలేదు. తెనిమ్సల కొరకు రాయితీలకోసం ప్రభుత్వంమీద ఆధారపడవలసిన వ్యాపారస్థులలో నిజాయితీపరులుకూడా, కొద్ది మంది మినహా, రాజకీయ సమస్యలమీదా ఆర్థికవ్యవహారాలపై వాటి ప్రభావంమీదా తమ అభిప్రాయాలను బహిరంగంగా వెల్లడించటానికి జంకుతున్నారు. తమకు సంబంధించిన విషయాల గురించి తమ సమాజాల ద్వారా విజ్ఞాపనలు చేసుకోవడంతో తృప్తి పొందుతున్నారు. ప్రజాస్వామ్యానికి ఇది మంచిదికాదు. ప్రభుత్వం నిరంకుశం కావటానికి ఇది దోహదమవుతుంది. ప్రజాస్వామ్య ప్రతికూలపక్షం వుంటే ఇటువంటి ధోరణులను అరికట్ట గలుగుతుంది.

కాంగ్రెసు ప్రభుత్వానికి శ్రీ నెహ్రూ నేతృత్వం వున్నంతకాలం కొత్తపక్షం ఎన్నికలలో పెద్దవిజయాలు సాధించలేకపోవచ్చు. అంతమాత్రంచేత నిరుత్సాహపడరాదు.

ప్రస్తుత పరిస్థితులలో కేవల నాయకత్వంలో మార్పు వాంఛనీయంకాదు. ప్రపంచ శాంతికి దోహదం చేయగల ప్రపంచ రాజనీతి వేత్తలు అరడజను మందిలో శ్రీ నెహ్రూ ఒకరు. భారతదేశపు విలువలు మొదలైన విదేశీ ఐక్యతకు భంగం కలిగించకుండా వివిధ రాష్ట్రాలను కూడగట్టుకొని రాగలవాడు కూడా దేశంలో ఇప్పుడు ఆయన ఒక్కడే.

పెదలంక చానెల్ అభివృద్ధి

రు 2 లక్షలు మంజూరు

హైదరాబాదు, జూన్ 24: కృష్ణా జిల్లా, కైకలూరు తాలూకాలోని పెదలంక చానెల్‌ను అభివృద్ధిచేసే బ్లాక్ నంబరు 62 లో 4173 యకరాలకు నీటి పరఫరా సౌకర్యాలు కల్పించేనిమిత్తం ప్రభుత్వం ప్రత్యేక, పరోక్ష ఖర్చుల క్రింద రు 2,27,215 లు మంజూరు చేశారు. ఇందులో నిర్మాణాలకు రెండు లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది.

మట్లకోడు డ్రెయిన్‌ను స్వాధీనం చేసుకొని పి. డబ్ల్యు. డి. ప్రమాణాలననుసరించి నిర్వహించాలని కూడా ప్రభుత్వం ఆదేశించింది.

అమ్మకంపన్ను అప్పీళ్ల విచారణసంఘం

హైదరాబాదు, జూన్ 24: తూర్పు గోదావరిజిల్లా పిఠాపురంజడ్జి శ్రీ ఎ. జి. వి. రెడ్డిని సేల్సుటాక్సు అప్పలేట్ ట్రిబ్యునల్ హైదరాబాదు చైర్మన్‌గా శ్రీ యం. శ్రీరామమూర్తి స్థానే నియమించారు.

టిబెట్‌లో చైనా దౌష్ట్యాల పరిశీలన

దలైలామా సూచనకు జయప్రకాశ్ ఆమోదం

ముస్సూరీ, జూన్ 22: టిబెట్‌లో చైనా జరిపిన దౌష్ట్యాలనుగూర్చిన లోపాలను పరిశీలించేందుకు అంతర్జాతీయసంఘాన్ని నియమించాలని శ్రీ దలైలామా చేసిన సూచనను సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ బహిరంగానే తెలిసింది.

శ్రీ జయప్రకాశ్ నారాయణ, దలైలామాతో ఈ వేళ బిర్లామందిరంలో సుదీర్ఘసంభాషణలు టిబెట్ వ్యవహారాన్ని గూర్చి చర్చించారు. వీరు మళ్లీ రేపు మధ్యాహ్నం సమావేశమవుతారు.

శ్రీ జయప్రకాశ్ వెంట, ఆయన భార్య, అఖిలభారత టిబెట్ సంఘం కార్యదర్శి ఆచార్య ఎస్. గుప్త ఉన్నారు. బిర్లామందిరంలో శ్రీ దలైలామా వారికి స్వాగతం చెప్పారు.

టిబెట్ ప్రజలకు స్వయంనిర్ణయాధికారం ఉండాలి అని లోగడ తాము వెలిబుచ్చిన అభిప్రాయాన్నే, శ్రీ జయప్రకాశ్ నారాయణ ఈ వేళ శ్రీ దలైలామాతో జరిపిన చర్చ సందర్భంలో కూడా ప్రకటించారని తెలిసింది.

శ్రీ నారాయణ 25వ తేదీన ఢిల్లీకి బయలుదేరివెళ్ళి, టిబెట్ విషయమై తమకుగల అభిప్రాయాలను ప్రధాని శ్రీ నెహ్రూకు, దేశీయాంగ మంత్రి శ్రీ పంత్‌కు, ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్‌కు వివరించాలని అనుకుంటున్నారు న్యూఢిల్లీలో ఈ విషయమై పత్రికా ప్రకటన చేస్తామన్నారు.

టిబెట్ వ్యవహారంపై ప్రసిద్ధ అభిప్రాయాన్ని ముఖ్యంగా ఆసియా, ఆఫ్రికా ప్రజల అభిప్రాయాన్ని సమీకరిం డంకోసం ఆసియా-ఆఫ్రికా సంఘాన్ని ఏర్పాటు చేయాలని శ్రీ జయప్రకాశ్ యోచిస్తున్నట్లు తెలిసింది.

శ్రీ నారాయణ కొందరు టిబెట్ పార్లమెంటు సభ్యులను కూడా కలిసి అరగంటసేపు మాట్లాడారు.

తారాపూర్ పాఠశాలలో 500 చ. మైళ్లు జలమయం

థాణా, జూన్ 23: పిల్లెట్ జిల్లాలోని తూర్పు, దక్షిణ ప్రాంతాలలో దాదాపు 100 వదరపుమైళ్లు మేర వరదల్లో మునిగిపోయిందని అధికార వర్గాలద్వారా తెలియవచ్చింది.

హైదరాబాదు వెండి బంగారు మార్కెట్

హైదరాబాదు, జూన్ 24 శ్రీ పసుదాల రాఘవులుగారి చంద్రయ్య, వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంగంజీ బజారు, హైదరాబాదు. ఫోన్ నెంబరు 4890.

1.	బంగారం	118-75
2.	అశోక పీఠములు	119-25
3.	నవరసు	79-00
4.	వెండి 100తులాలు	194-00
5.	చిల్లర తులం	1-15-6

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 24.

వెండి రేటు	ర

సెలెక్ట్—మద్రాసు

తేదీ 26-6-59 శుక్రవారం

ప్రతిదినం మ॥ 3-15; సా॥ 6-30; రా॥ 9-30.

భద్రాచల, పూరి, కాశీ, ద్వారక, మధుర మొదలగు 29వ పుణ్యక్షేత్రాలు గేనాక-రోలో చూపబడు

"తీర్థయాత్ర"

(పవిత్ర భారతదేశం)

కావలెను

మా కాటన్, ఆయిల్కు, ఫాన్సీ కాగ్సెట్లు, బెడ్ షీట్లు వగైరాలకు మంచి కమీషన్ మీద ఆర్డర్లు పొందుటకు ఏజంట్లు కావలెను. వివరాలకు: B.G.M. Textiles, Bhavani. (P.O.) S. I.

ప్రకటన

భరించ్ కొత్తగా ఉంచబడి, యిప్పటికి 59,000 మైళ్లు ప్రయాణము చేసిన చెవర్ లెట్ 1948 పంపిణీ మోడలు సీలింగు కొరకు అమ్మబడును ఈ కొరకును యిప్పటి వారు. యజమానితప్పు తిరిగితిరులు యెవ్వరూ నడుపలేరు. ఈ వ్యవహారమునకు మధ్యవర్తులు అవసరము లేదు. వెల రూ. 8,500 లేదా దాని దరిదాపులలో. సలయువారు ఈ క్రింది చిరునామాకు వ్రాయవచ్చును: ఎఫ్. ఎస్. గోజ్జెస్సు, చిఫ్ షిప్ యార్డు మేనేజరు. హిందూస్థాన్ షిప్ యార్డు లిమిటెడ్, గాంధీ గ్రాం, విశాఖపట్నము-5.

ప్రకటన

ఆంధ్రా మెడికల్ కాలేజీ - విశాఖపట్నం

విశాఖపట్నంలోని ఆంధ్రా మెడికల్ కాలేజీలోను, గుంటూరులోని గుంటూరు మెడికల్ కాలేజీలోనూ 1959 జూలై 1వ తేదీనుండి శానిటరీ ఇంస్పెక్టర్ల కోర్సు నడుపబడును. ఎస్.ఎస్.ఎల్.సి. లేక దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై వుండి 1-7-1959 తేది నాటికి 16 మరియు 25 సంవత్సరాల మధ్య వయస్సుగల అభ్యర్థులు పై కోర్సుకు దరఖాస్తులు పంపుకొనుటకు అర్హులై వుంటారు. ఆంధ్రా మెడికల్ కాలేజి ప్రిన్సిపాలుకు 75 న. పై. మనియార్డరు ద్వారా కానీ, లేక ఆయన ఆఫీసులో నగదు చెల్లించి గాని పూర్తి వివరములతో కూడిన ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తు ఫారములు పొందవచ్చును. మనియార్డరు కూపన్‌లో అభ్యర్థుల పూర్తి అడ్రసు బ్లాక్ లెటర్సులో వ్రాయవలెను అక్కడ 'శానిటరీ యింస్పెక్టర్ కోర్సుకొరకు' అనే మాటలు కూడా వ్రాయవలయును. అభ్యర్థి పేరు, అడ్రసు స్పష్టముగా వ్రాయబడకుండెనే మనియార్డరు తిప్పి పంపబడును. దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టస్ సప్లయి చేయుటకు యితర ఏ అంశములు అడుగవలసిన అవసరము లేదు. మనియార్డర్లు ఈ కార్యాలయానికి 30-6-59 తేదీన మధ్యాహ్నము రెండు గంటల లోపుగా చేరవలెను. పూర్తిగా నింపబడిన దరఖాస్తు ఫారములు చేరుటకు ఆఖరు తేది 4-7-1959

ప్రిన్సిపాల్,
ఆంధ్రా మెడికల్ కాలేజి.
విశాఖపట్నం, 14-6-1959.

టెండరు నోటీసు

గుంటూరు జిల్లా, బాపట్ల తాలూకా, పర్చూరు గ్రామములో శ్రీ యార్లగడ్డ రామన్న హైస్కూలు బిల్డింగు కట్టుటకు వచ్చే 10-7-59 వరకు టెండర్లు కోరుబడుచున్నవి. ఎస్టిమేట్లు ఇతర వివరములు పగయిరాలు కోరించేచోట మా ఆఫీసులో యెప్పుడైనను చూచుకొనవచ్చును.

ఎస్టిమేటు	డిపాజిట్టు	టెండరు దాఖలు చేయుటకు ఆఖరు తేదీ
రు. 1,25,000	రు. 6000	10-7-59 సాయంకాలం 8 గంటలు

టెండరు తెరచుతేది 10-7-59 సాయంకాలం 8-15 గం.
టెండరు ఫారం వెంబేజి సిద్ధము.
పని పూర్తిచేయు కాలము ... ఒక సంవత్సరం లోపల.

యార్లగడ్డ రామనాథబాబు
కరస్పాండెంటు.
శ్రీ యార్లగడ్డ రామన్న హైస్కూలు కమిటీ.

కారంచేడు,
19-6-59.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు నెం. 13.

డిప్యూటీ చీఫ్ ఇంజనీరు/కన్‌స్ట్రక్షన్/ఎగ్మూరు, మద్రాసు-8 వారు యీ క్రింద వివరించిన పనికి 16-7-59 గురువారం మ॥ 1 గంటవరకు సీలుచేసిన టెండర్లను కోరుచున్నారు.

పని పేరు	సుమారు విలువ	బయానా సొమ్ము	టెండరు ఫారం వెల	పని పూర్తికాల వెలలు
	రు.	రు.	రు.	
శుశాన్యమార్గంలో తిలనుంచి కుసుమూరు మధ్య రైలు మార్గమును జంటమార్గంచేయుటకు కాలర్ల పాడు-అల్లూరు గోడౌను మధ్య టెండరులను వేయుటకు రాతి, మొరము కంకర సప్లయి చేయుట	96,200	2405	10	రెండు నెలలు

పైన తెలిపిన బయానా సొమ్ము ముందుగా చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, పార్కుటౌన్, మద్రాసు-3 వారికి 13-7-59 సోమవారం మ॥ 12 గం॥ లోగా చెల్లించి, పొందిన రశీదును తప్పక టెండరుకు జతపర్చి పంపవలెను.

16-7-59 గురువారం మ॥ 3 గంటలకు టెండర్లు తెరువబడును.

ఇతర వివరములు, టెండరుఫారములు, డిప్యూటీ చీఫ్ ఇంజనీరు (కన్‌స్ట్రక్షన్) ఎగ్మూరు, మద్రాసు-8 వారికి. ఫారము ఖరీదు (క్రింద రు 10/-లు చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, పార్కుటౌన్, మద్రాసు-3 వారికి గాని, లేక యీ సంస్థ మాదు దేవ పేమ మాస్టరుగారి కార్యాలయం పొందిన రశీదును చూపి, 1-7-59 సోమవారం మ॥ 12 లోగా పొందవచ్చును.

ఎగ్మూరు, మద్రాసు 8.
22-6-59.

డిప్యూటీ చీఫ్ ఇంజనీరు.
(కన్‌స్ట్రక్షన్)

దేశాభివృద్ధి సాధించేందుకు మూడు రకాల సేనలు

లోహియా పథకం: 3 వేలకోట్ల రూపాయలు ఖర్చవుతుందని అంచనా

ఆంధ్రలో సోషలిస్టు నాయకుని ప్రకటన

ప్రొద్దుటూరు, జూన్ 22: నిరక్షరాస్యత నిర్మూలనకు, మంచినీటి సరఫరాకు, కొటేజ్ పరిశ్రమల భూమి సాగుచేయడానికి, భూసేవలు నియమించాలని, ఈ మూడింటికి సుమారు 3 వేలకోట్ల రూపాయలు ఖర్చవుతుందని సోషలిస్టు నాయకుడు శ్రీ రామమనోహర్ లోహియా మిన్న ఇక్కడ జరిగిన బహిరంగ సభలో చెప్పారు. శ్రీ రత్నసభాపతి అధ్యక్షతన వహించారు. శ్రీ లోహియా ఇంకా ఇలా అన్నారు.

"ఏ దేశప్రజలు ఆ దేశభాషకే ప్రాముఖ్యం ఇవ్వాలి. కాని మన రాజ్యాంగం ఆంగ్లంలో రూపొందింది. అది రానివారికి రాజ్యాంగం అర్థం కాదు. అను వాదాలు చేయించి బోధించాల్సివచ్చింది. ఆంగ్లం బాగా చదివిన వారికి కలకత్తా, కిమిమగు పదవులు. తతిమా వారు అర్హులవటం తప్ప. రాష్ట్రంలో ప్రాంతీయభాషే వాడుకలో ఉండాలి."

"సరిలు విపరీతంగా పెరుగుతున్నాయి. సంపాదన అందుకు తిగ్గటు లేదు, సామాన్య, మధ్యతరగతి, ప్రజల స్థితి అధ్వాన్నమవుతున్నది. కారాలాలో పావలాకు తియ్యరేవ పదుకుపై ఒక అణా పన్ను వేసి, మూడణాలు వర్తకులకు లాభించేటట్లయితే జనానికి అర్థరూపాయికి అందుతుంది. అన్యాయం. కాని అదేవరకు ప్రజలకు రూపాయి పైచిలుకు అమ్ముతున్నారు. తిండి, బట్ట, లభించడమే కష్టంగావున్న ప్రజలు పన్నులు లేమి కొనగలరు? పెంట్లు, ఆత్రుత పైన బాగాపన్నులు వేయడంమంచిది. అవి అందరూ వాడేవి కావు."

"కుటీర పరిశ్రమలకు బాగా ప్రోత్సాహం ఇవ్వాలి. చైనాలో ఉక్కు, ఇనుము, 70 లక్షల టన్నులదాకా ఉత్పత్తిఅవుతోంది. కాని ఇక్కడ 20 లక్షలకు మించదు. దీనికి కారణం చిన్న పరిశ్రమలకు ప్రభుత్వ సహాయం బాగా అందకపోవడమే."

"ప్రభుత్వం భూ సేవలు నియమించితే పరిస్థితి బాగుపడవచ్చు. కోటి ఎకరాలు బాగుచేసేందుకు ఒకసేవ, నిరక్షరాస్యత నిర్మూలనకు మరోసేవ, మంచినీటిని కుళాయిలద్వారా సరఫరా చేసే ఏర్పాట్లు చేయించేందుకు ఇంకో సేవ నియమించినట్లితే గు 4 లక్షలు, గు 2 కోట్ల, రు 2800 కోట్లు వరుసగా ఖర్చుచేస్తే దాదాపు 8 వేల కోట్ల కు కొంచెం పైగా వుంటుంది. పోలీసు దళాలకు విరరీతంగా ఖర్చుచేసినట్లు ఇలాచేస్తే మంచిది."

"గ్రామాల్లో కులతత్వాలు, మతగురుభిక్షూనులు తిలతనిత్వరాగా. రాజకీయ పక్షాలు శుద్ధబలాన్ని పరిగా ఉపయోగించుకోవడంలేదు. మనం గాంధీ అనుయాయులమైనా, చైనా కమ్యూనిస్టులే గాంధీసిద్ధాంతాలను అమలు చేయగలిగారు."

"శాంతియుత ఆందోళన ద్వారా కోర్కెలు సాధించుకోవాలి. కమ్యూనిస్టుల హింసా పద్ధతి వాంఛనీయం కాదు."

కేరళలో కాంగ్రెసు కమ్యూనిస్టుపథం

డాక్టరు లోహియా ఊహాగానం

నెల్లూరు, జూన్ 22: ప్రధాని శ్రీ నెహ్రూ కేరళ పర్యటన తరువాత కేరళలో కాంగ్రెసు, కమ్యూనిస్టు పక్షాల మధ్య ఒప్పందం కుదిరి అవకాశంవున్నదని నిన్న ఇక్కడ జరిగిన బహిరంగ సభలో సోషలిస్టుపార్టీ నాయకుడు డాక్టరు రామమనోహర్ లోహియా విజ్ఞప్తిచేశారు. సభకు శాసనసభ్యుడు శ్రీ రత్నసభాపతి అధ్యక్షత వహించారు.

కేరళలో దాదాపు అన్ని రాజకీయ పక్షాలూ తమ ఆదర్శాలకు విరుద్ధమైన కార్యనిర్వాహణను అవలంబిస్తున్నవంటూ కొన్ని సందర్భాలలో కాంగ్రెసు, కమ్యూనిస్టుపక్షం లక్ష్యాన్ని పోలికకనిస్తాయని డాక్టరు లోహియా విమర్శించారు. ఇంకా ఇట్లా అన్నారు: "సత్యాగ్రహం చేయడం అనేది రాజ్యాంగం ప్రకారం పౌరులకు లభించిన ఆయుధం. సత్యాగ్రహాలను శిక్షించేందుకు అధికారంలో ఉన్న పక్షం శిక్షాస్మృతి నిబంధనలను అమలుజరపడంలో తప్పేమీలేదు. కానీ, రాజ్యాంగాన్ని నిర్లక్ష్యంచేసి కొల్పులు జరపడంమాత్రం అన్యాయం. శాంతి భద్రతలరక్షణపేరున కాంగ్రెసు అధికారంలో ఉన్న రాష్ట్రాలలోనూ, కమ్యూనిస్టులు అధికారంలో ఉన్న కేరళలోనూ రాజ్యాంగాన్ని నిర్లక్ష్యంచేసి కొల్పులు జరిపించిన సందర్భాలు చాలా ఉన్నవి. అధికారంలో ఉన్న పక్షం ఇటువంటి పని చేసినప్పుడు ఆ పక్షాన్ని అధికారంనుంచి తొలగించగల ధైర్యం పౌరులకు ఉండాలి. నిరుద్యోగం, భూమి సంస్కరణలూ ధరల అదుపు వంటి సమస్యలేవీ పరిష్కారంకాలేదు."

"విదేశాలనుంచి పెద్ద పెద్ద యంత్రాలను తెప్పించి భారీ పరిశ్రమలను నెలకొల్పి మనుషులకు పనిలేకుండా చేస్తే నిరుద్యోగం ఇంకా ఎక్కువవుతుంది. ఇవన్నీ దేనికి అధికారభావంవంటి చిన్న సమస్యలైనా పరిష్కరించలేకపోవడంతోనేనుండు. ఇటువంటి పరిస్థితులలో ఒక్క సోషలిస్టుపార్టీమాత్రమే ప్రజలకు మంచి చేయగలదు. పార్టీని ఎంచుకోడంలో పౌరులు తమ వివేకాన్ని వినియోగించాలి."

ఈ సభకు ముందు రహదారి బంగళాలో పత్రికల విలేఖరులతో మాట్లాడుతూ కేరళ విద్యాబిల్లు కౌన్సిలుకి పంపి ప్రచారకుల ధాష్టీకానికి స్వస్తి చెప్పుతోంది కనుక ఆ చట్టం అంటే తనకు ఇష్టమేనని డాక్టరు లోహియా చెప్పారు. ఇదివరకటి కాంగ్రెసూ, ఇప్పుడు ఏర్పడిన స్వతంత్ర పార్టీ—రెండూ మితవాదసమాజాలనే కాకుండా తీవ్రతమ లేడాలు ఉంటాయని చెప్పారు. సోషలిస్టు డెమోక్రాటిక్ పార్టీ పంచతిని ప్రవేశపెట్టి పోట్లు సంపాదించడానికి పేర్లు మార్చడమే తప్ప ప్రజా సమస్యలనూ, శాసనాలనూ మార్చగల కార్యక్రమమేమీ ఈ పార్టీకి లేదని డాక్టరు లోహియా విమర్శించారు.

బేతంచర్లలో స్టేట్ బ్యాంకు

నంద్యాల, జూన్ 16: కర్నూలుజిల్లా బేతంచర్లలో స్టేట్ బ్యాంకు పేఆఫీసుకు శాసనసభ్యుడు శ్రీ బి. పి. శివారెడ్డి విన్న ప్రారంభోత్సవం చేశారు. నంద్యాల స్టేట్ బ్యాంకు విజయం శ్రీ వి. ఆర్. కృష్ణన్ ప్రసంగించారు. శ్రీ కె. వి. సత్యనారాయణ వందన సమర్పణ చేశారు.

వివాహం

మదరాస్, జూన్ 22: చారి అడ్వర్టయిజింగ్ యజమాని శ్రీ జి. కె. చారి కుమారుడు చి॥ ఇ. కె. గోపాల్‌కు ఆంధ్ర ప్రదేశ్ హోర్ట్ కల్చరిస్టు డిప్యూటీ డైరెక్టరు శ్రీ టి. ఇ. కృష్ణస్వామి మార్తి కూతురు చి॥ సుశీలకు 21 తేదీ ఆదివారంనాడు సాయంత్రం శ్రీపెరంబుదూరులో అతి వైభవంగా వివాహం జరిగింది.

జిల్లా నాయీ వృత్తి విద్యార్థి వసతి గృహం

పరంగలూరు ఏర్పాటు

వరంగల్లు, జూన్ 20: జిల్లా నాయీ వృత్తి విద్యార్థుల వసతి గృహానికి పరంగలూరు, జిల్లా నాయీ సేవాసంఘం కోరిన శ్రీ నాయుడమ్మ పట్టణ ప్రాంతంలో ఏర్పాటుచేశారు. పటాలు కాంగ్రెసు అధ్యక్షులు డాక్టరు టి. ఎస్. మూర్తి అధ్యక్షతన వహించారు.

రాష్ట్రంలోని చిన్నకులపడిన తరగతులన్నింటికీ చెందిన విద్యార్థులకోసం వసతిగృహాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఎంకరిస్తోందనీ, ఏకలవ్యులకి ఆశ్రయం పడిగా కొంత అన్నిఖర్చులూ మహా సమైక్యంగా ఐక్య వసతి గృహాలను ఏర్పాటుచేస్తే సులభంగా ప్రభుత్వ సహకారం లభిస్తుందని శ్రీ బాలూ గారు వర్గ వివరించారు.

తెలుగు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బి. రంగనాయకులు, జాతీయ షెడ్యూల్డ్ యూనియన్ నాయకులు ఏనుగు వీరారెడ్డి, శ్రీ గోవిందరావు, శ్రీయుతులు పెరుమాళ్ళు, కనకయ్య, పులి అయిలయ్య మొదలైనవారు ప్రసంగించారు.

ప్రభుత్వ సహాయమేమీ లేకుండా జిల్లా నాయీ సంఘం ఏర్పాటుచేసిన ఈ వసతి గృహంలో ప్రస్తుతం పదిమంది విద్యార్థులున్నారు. వీరిలో ఇతరకులాలవారు కూడా కలరని శ్రీ ఎమ్. మల్లేశం చెప్పారు. (స్వ. వి.)

"నిర్మాణకార్యక్రమం అమలు జరుపుతున్న నిరాడంబరజీవి"

మహబూబ్‌నగర్లో శ్రీ కావూరి వెంకయ్యకు సన్మానం

మహబూబ్‌నగర్, జూన్ 21: గాంధీజీ ప్రబోధించిన నిర్మాణ కార్యక్రమం అమలు జరుపుతున్న శ్రీ కావూరి వెంకయ్యకు సన్మానం జరపడంలా సముంజసంగా ఉన్నదని శ్రీ వెంకయ్య సన్మాన సభకు ప్రారంభిస్తూ శ్రీ ఎస్. బి. రంగా నిన్న అన్నారు.

సభకు శ్రీ పాముపాటి బుచ్చినాయుడు అధ్యక్షత వహించారు. అస్పృశ్యతా నివారణకు గత ముప్పయి సంవత్సరాలుగా శ్రీ కావూరి వెంకయ్య చేస్తున్న కృషిని శ్రీ రంగా ప్రశంసించారు. శ్రీ వెంకయ్య త్యాగశీలుడు, నిరాడంబర జీవి, విజ్ఞాన పిపాసి, దేశభక్తుడూనని అన్నారు.

బాగా డబ్బు ఉన్నవారికి విద్యా సంస్థలను నడపడం కష్టంగా ఉన్న రోజులలో స్వశక్తిమీదనే ఆంధ్రపాడి హరిజనుల కోసం పాఠశాలలను నడపడమే కాకా వారి పోషణభారం కూడా శ్రీ వెంకయ్య వహించడం ఇతరులకు ఆదర్శంగా ఉన్నదని సభాధ్యక్షులు శ్రీ బుచ్చినాయుడు అన్నారు.

శ్రీ వెంకయ్య నిస్వార్థసేవను ప్రశంసిస్తూ శ్రీయుతులు తుమ్మల సీతారామమూర్తి చౌదరి, కొత్తపల్లి వారాయణ, కొండవీటి వెంకటకవి, పల్లాటి కృష్ణమూ. బి. ఎస్. మూర్తి మొదలైనవారు ప్రానిన వ్యాసాలుగల ప్రత్యేక పంచికను శ్రీ గుర్రం నల్లయ్య ఆవిష్కరించారు. శ్రీ వెంకయ్యకు ఆంధ్ర సంఘం తరఫున రు 1,116 మూర్తి సన్మానపత్రాలూ సమర్పించారు.

సన్మానానికి శ్రీ వెంకయ్య సముచితరీతిన కృతజ్ఞత చెప్పారు. తనకు సన్మానసంఘం ఇచ్చిన పదికొండు వందల రూపాయలనూ అలంపురాజు పల్లెలో అసంపూర్తిగా నిలిచిపోయిన పాఠశాల భవనాన్ని పూర్తి చేయించడానికి వినియోగించవలసినదిగా సభకు వచ్చిన శ్రీ రామకృష్ణ సిమెంట్ కంపనీ మేనేజరు శ్రీ విష్ణువర్ధనరావును శ్రీ వెంకయ్య వినయపూర్వకంగా కోరారు.

సభకుముందు ఊరేగింపు జరిగింది. సభా ప్రారంభంలో శ్రీ వెంకయ్యచిత్రపటాన్ని శ్రీ రంగా ఆవిష్కరించారు. శ్రీయుతులు వాగిసేని వెంకయ్య, బత్తుల రామదాసు, పోసాని వరదయ్య, తిగుళుల్యయ్య మొదలైనవారు సభకు వచ్చారు. శ్రీ బాపయ్యచౌదరి సభాపరిచయం చేశారు. ఆహ్వానసంఘ కార్యదర్శి శ్రీ కర్వూరపు కోటయ్య వందనసమర్పణ చేశారు. భరతనాట్యం, బుర్రకథ మొదలైనవి జరిగినవి.

బమ్మెరపోతన భాగవతానికి కన్నడ గద్యానువాదం

లక్ష్మీనరసింహశాస్త్రి కృషి: మైసూరు మాజీ ముఖ్యమంత్రిచే రెండవ సంపుటం ఆవిష్కరణ

బెంగళూరు, జూన్ 22: కళాసప్తాహం కన్నడ సాహిత్య సేవాసమితి నందలి మొన్న జరిగిన సభలో పోతన భాగవతానికి కన్నడ గద్యానువాదం రెండవ సంపుటాన్ని మైసూరు మాజీ ముఖ్యమంత్రి శ్రీ కెంగల్ హనుమంతయ్య ఆవిష్కరించారు. జనసామాన్యానికి అర్థం కావడానికి పద్యగ్రంథాలకన్నా గద్యగ్రంథాలే అధికంగా ప్రకటితమవాలని అన్నారు.

శ్రీ హనుమంతయ్య కన్నడ తెలుగు ఏకలిపి విషయమై ప్రస్తావించి, యీ రెండు లిపులకూ నామమాత్రపు యెక్కువగా వుండనీ, రెంటికీ ఏలిక చేయడానికి కృషి జరుగుతోందనీ, ఏకలిపి సిద్ధించినట్లయితే యీ ద్విభాషాసాహిత్యం మరింత కీర్తిగాంచగలదని ఆశించారు.

గద్యానువాదకర్త శ్రీ లక్ష్మీనరసింహశాస్త్రి తాము ఈ వరకే ఒకటవ సంపుటాన్ని ప్రకటించినామనీ యీ రీతిగా 12 సంపుటాలను ప్రకటిస్తామని తెలియజేశారు. శ్రీజంబణ్ణ వందనాలర్పించారు. సభ ముగిసింది.

చిత్తూరు జిల్లాలో గ్రాంటు పాఠశాలలు

353 పాఠశాలలు ప్రజలత్యానికి అప్పగింత

చిత్తూరు, జూన్ 21: చిత్తూరు జిల్లాలో మొత్తం 373 గ్రాంటు పాఠశాలలు ఉన్నవి. వీటిలో 353 పాఠశాలల నిర్వహణ ప్రజలత్యానికి మారింది. ఈ 353 పాఠశాలల్లో 12 చిత్తూరు పురపాలక సంఘానికీ, 8 తిరుపతి పురపాలక సంఘానికీ, 4 కాళహస్తి పురపాలక సంఘానికీ మిగతావాటిని చిత్తూరు జిల్లాబోర్డుకూ జూలై మొదటి తేదీనుంచి ప్రభుత్వం అప్పగిస్తుంది. జూలై మొదటి తేదీనుంచి ఆపాఠశాలల నిర్వహణకు తగిన సన్నాహాలు ఆయా సంస్థలు జరిగిస్తున్నవి. (స్వ. వి.)

ఆకాశవాణి

శుక్రవారం, జూన్ 26

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6 35 కార్యక్రమ వివరణ 6 40 భక్తి కిరంజని 7 తె. వా. 7-15 ఎస్. బాలాంబ 7-40 గాంధీచర్చ 8 అం. వా. 8-15 హిం. వా. 8-30 భవానిసింగ్ బృందం: భజన్. మ॥ 12 30 స్త్రీల కార్యక్రమము (హిందీ) 1 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 1-30 గీత్, భజన్ 1-50 తె. వా. 2 వీణ 2-10 తె. వా. 2 20 బి వలె 2-30 వాతావరణ సూచన.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాంతీయ వార్తలు 6-15 రాజారాణి: ఉద్దూ నాటిక 6-45 భవానిసింగ్ బృందం: భజన్ 7 తె. వా. 7-15 గాంధీచర్చ (హిందీ) 7-30 కర్ణాటక సంగీతం 9 అం. వా. 9-15 ఉ. వా. 9 30 లలిత సంగీతం 9-50 ఎమ్. ఎస్. బాలసుబ్రహ్మణ్యం 10 30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 (ఎ) వలె

(30.86 మీటర్లు)

మ॥ 12-30 ఎస్. బాలాంబలు 1 (ఎ) వలె 1-50 తెలుగు వా 2 (ఎ) వలె 2-10 వీణ 2-30 వాతావరణ సూచన

(60.14 మీటర్లు)

సా॥ 6 (ఎ) వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగు వా 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7430 (ఎ) వలె 9 15 వాటికి (విజయవాడనుండి రిలే) 9-30 (ఎ) వలె 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 వాద్య సంగీతం, 6-40 భక్తిరంజని 7 తె. వా. 7-15 హైదరాబాద్ వలె 7.40 గాంధీచర్చ (హైదరాబాదునుండి రిలే) 8 అం. వార్తలు, 8-15 హిం. వా.

మ॥ 12-30 లలితసంగీతం 1 కార్మికుల కార్యక్రమం, 1-30 వాద్యగీతాలు 1-50 తె. వా. 2 వాతావరణ సూచన.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమం. 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ఎ. నారాయణ అయ్యర్: గోటువాద్యం (హైదరాబాదు నుండి రిలే) 9 అం వా. 9-15 టల్ల: వాటికి 9-30 లలిత సంగీతం (హైదరాబాదునుండి రిలే) 9 50 సంగీత శ్రీరామమూర్తి 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(319.1 మీటర్లు)

6-15 మంగళగానం 7 తుర్పాటి పాలే గళ్ 7-10 చేటి కార్యక్రమ వివరణ (తమిళము) 7-15 తె. వా. 7-30 నాదస్వరం (తిరుచ్చినుండి రిలే) 8 మధురగీతం.

మ॥ 1 మాడక నిరప్పి 1-30 గాన సుంజరి 1.40 హిం. వా. 1-50 సంగీత సుల 2 తె. వా. 2-10 వాతావరణ సూచన.

సా॥ 5-30 వేణువు 5-45 గాంధీ చర్చ (తమిళము) 6 భజన్ 6-05 ప్రాంతీయ వా. (తమిళం) 6 15 గ్రామస్థులకు (తమిళం) 7-15 తె. వా. 7-30 ఎ. నారాయణ అయ్యర్: గోటువాద్యం 8 కదంబం 9-15 వాద్యగోష్ఠి 9-30 లలిత సంగీతం: టి. కె. రాధ 9-45 సంగీత సమయం 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

(211.3, 41.32 మీటర్లు)

ఉ॥ 6-55 ఎ వలె 7 తె. వా. 7-15 సంగీతసుల 7-30 ఎ వలె 8 అం. వా.

(211.3, 31.28 మీటర్లు)

మ॥ 12 కార్మికుల కార్యక్రమము (తమిళము) 1 కదంబం 1 30 అం. వా. 1-40 గాత్రసంగీతం 1-50 తె. వా. 2 మధుర సంగీతం.

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతము 5.50 స్థానిక ప్రకటనలు 6 అం. వా. 6-05 ఎ వలె 6-15 కరుపన్ కొత్తి 6-30 నవంత గోపాలకృష్ణన్ 7 తె వా. 7-15 సంగీతము 7-50 ఎ వలె 9 అం. వా. 9-15 అంగ్ల ప్రసారం 9 30 పాశ్చాత్య సంగీతం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మార్కెట్ ధరలు:

హైదరాబాదు

హైదరాబాదు, జూన్ 24: (శ్రీ కొత్తూరు వీరయ్యగుప్త, ఉన్నాసి సంజ, హైదరాబాదు.)

1 సన్నబియ్యం	రూ. 65/75
2 కరుబియ్యం	58/60
3 అక్కుబియ్యం	62-8/68
4 1వ నంబరు బియ్యం	61,6
5 గొట్టెబియ్యం	
11 తెల్లజొన్నలు	48.50/45
12 దపాలిజొన్నలు	8?/87-8
13 పచ్చజొన్నలు	
14 పసుపు	88/89
15 కందులు	63-8/68
16 ఎర్రకందులు చిన్నవి	56/58
17 పెసలు	65/68
18 మినుములు	55-8/?8
20 శనగలు	46-8/47
21 ఉలవలు	
22 బల్లలు	62/67
23 మిర్చి	18?/265
24 చింతపండు	152/168
25 ఉల్లిగడ్డ	14/20.50
26 గోధుమలు	80/81
27 ఎఱ్ఱగోధుమలు	
28 మక్క గోధుమలు	
29 పసుములు	58/59
30 నువ్వులు	100/110
31 ఇలాతిపలుకు చిన్నది	68-8/69
32 ఇలాతిపలుకు పెద్దది	101/102
33 ఆముదాలు	65/66
34 పత్తిగింజలు	41/41-8
35 మూడు 12 శేర్లు	18-8/18-11
36 పిడికందిపప్పు	90/92
37 చిన్నకందిపప్పు	83
38 మినపప్పు	75/77
39 పెసరిపప్పు	85/88
40 శనగపప్పు	56/57
41 పీరకిసిగపప్పు	69/75
42 లంకపప్పు	66
43 నెనియాలు	150/157.50
44 ఇలాతికొయ	

మద్రాసు

వెండి బంగారం ధరలు

మద్రాసు, జూన్ 24.

పవరను (చిల్లరధర)	రు. 80-0-0
పెట్లా బంగారం తులం	122-14-0
నూనా బంగారం	రు. 120-14-0
వెండి కిమ్మెలు రెడీ (100తు)	199 0-0
వెండి చిల్లరధర (తులం)	2-0-6

ఆముదం

500 తిరుపత్తూరు	335

చక్కెర

(2 హం)

పారిస్ 'ఎస్'	113/114
కలకత్తా	118.56

వేగుశెనగ నూనె

(500 పౌనుల బారువ 1 కి)

మద్రాసు గిడ్డంగిపై చిల్లరగా

ఎక్స్ పెల్లర్ 8% యస్. యస్. ఎ. రెడీ	రూ. 375

(బారువ 1 కి రూ 25 ఎక్స్ పైజు పన్ను అమ్మకాలపన్నుతో సహా)

వేగుశెనగ పప్పు

(561 పౌనుల బారువ 1 కి)

(ఎండకొలపు వేగుశెనగ పంట)

సుపీరియర్	రు. 200
బోల్డు	రు. 155

కొబ్బరినూనె

(37½ పౌనుల డబ్బా 1-కి)

క్విలన్ యం. యస్.	రూ 40.00
ఆరోప్	రూ 38.75
రాజా	రూ 38.75

న్యూయార్క్ ప్రతిమార్కెట్

న్యూయార్క్, జూన్ 23: అక్కడగల వాయిదా సరులు ఈ విధంగా ఉన్నవి.

ప్రారంభి సర	32.37
ముగింపు సర	32.37

చదవాలి - సుఖపడాలి!

దాంపత్య జీవితంలో బలహీనులయి, వాటివల్ల సుఖం చవిచూడక ప్రముఖ డాక్టర్లు కనుగొన్న అనేక అమూల్య రహస్యాలు "పురుష రహస్యాలు" అనే తెలుగు పుస్తకంలో ఉన్నాయి. స్త్రీపురుషులకు ఇతరులు గురిపెట్టే సాలు వారే అయినగాను, వాటివల్ల అందరూ అయోమయానికి గురవుతూ అనేక సమస్యలు లేని విధాలు పెంచిన పేరాలు, ఒకవంతు వీర్యశక్తికి 80 వంతుల రక్తం నష్టం అవుతుందనే దేని ఉబ్బసమని గుర్తు పుచ్చిన వివరాలు, బీజాలు పౌష్టికత్వాలు, నొప్పులువల్ల. బుడ్డ సంబంధాలు గమనించి తీసుకోవలసిన జాగ్రత్తలు, సుఖవ్యాధులు రాకుండాను, వస్తే పోగొట్టుకోవటానికి అనుభవమార్గాలు, శీఘ్రస్ఖలన కారణమున విచారించే వారి నుద్దరించుటకు నవీనము గా కనుగొన్న వివిధ మార్గాలు, గర్భనిరోధ మార్గాలు మొదలయిన వన్నో అందులో వున్నాయి. రచన: ఎ. యస్. మూర్తి, యం.ఎ. అనేక వందల అమూల్య విషయాలు తెలుసుకొని, మీ దాంపత్య జీవితాన్ని అనంద మయం చేసుకోవటానికి మీరు వంటలే చదివదగ్గ పుస్తకం. వెల రూ. 3-50. పోస్టు ఖర్చులు ఉచితం. ఇది క్రిందిబోట మాత్రమే దొరుకును. "సేవ" ప్రచురణలు, ఏలూరు, ఆంధ్రాకు ఉత్తరం వ్రాస్తే వి. పి. పోస్టు ద్వారా మీకు ఈ పుస్తకం వెంటనే పంపబడును. త్వరగా వ్రాయండి.


సర్వదా
కొరండి
కావేరి సూపర్ సబ్బు
మందు గుడమున్న లాయిలో సబ్బు-వాలోమాగ్రా మాసి కలిగి వున్నది.
తయారీదారులు

జామ్-బక్

పాదముల వాపు నొప్పిని శమనపర్చి నివారించును

వాపువుడ, ప్రమిడుడ, కమిపుడ, కాలినపుండ్లు విషగాయములు. జామ్-బక్ గొప్ప చర్మ అయింట్ మెంటుతో త్వరలో మానును. జామ్-బక్ చర్మంలోకి పోయి, గుణమిచ్చే ఔషధము దీనిలో జంతు క్రొవ్వులు మూలకు లేవని గ్యారంటీ చేయబడినది.

చర్మ వ్యాధి నివారణకు, చర్మ సౌందర్యమునకు, ఒక్కటే జామ్-బక్ తగదగలేని ఔషధ క్రీమును కొనిచూడండి.



Zam-Buk

జామ్-బక్ మూలికా బామ్ మరియు ఔషధ క్రీమ

తిరి మందుల వ్యాపారు లందరివద్దను దొరకును. పి.జి. పార్టోర్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ లాంబాయి.

సోల్ ఏజంట్లు : దాదా & కంపెనీ, 86, సైప్పనాయక్ వీధి, మద్రాసు-3.

జనతా కాలేజి,

గుంటూరు-1.

కనీసము S. S. L. C., మెట్రిక్; ప్యాసయినవారు భారతి ప్రభుత్వ్యరుచెరికి గ్రాజు కొబడి, గొప్ప ఉద్యోగ అవకాశములు గ A.C.W.A. (లండన్) తిప్పినవారు డి. కాం (ఢిల్లీ, బొంబాయి) కోర్సులు చదవ వచ్చును

మెట్రిక్; S.S.L.C; పి. యు. సి. ఇంటర్, బి. కాం (ఆంధ్రా) లకు సలహాలు మైన శిక్షణ. పూర్తి వివరములకు రు 1/- M. O. పంపవలెను.

డా॥ జె.వి.యన్. రావ్, ప్రిన్సిపాల్.

కావలెను

శ్రీ సుబ్బారాయ & నారాయణ కళాశాల, నర్సరావు పేట.

ఫిజిక్స్, కెమిస్ట్రీ, జూ ఆలజీలో డిగ్రీ స్థాయిలో, జూ ఆలజీలో స్పెషల్ డిగ్రీ స్థాయిలో, కామర్స్‌లో స్పెషల్ ట్యూటర్లు, ఇంగ్లీషులో ట్యూటర్లు, కావలెను. అర్హతలు గల అభ్యర్థులు, బయోడేటా, ఫోటోలు, అర్హతల తేలు పుతూ, దరఖాస్తులు యొక్క కాపీ ఆంధ్ర యూనివర్శిటీ రిజిస్ట్రారుకు పంపుతూ, దరఖాస్తులు యీ క్రింది అడ్రసుకు 28 జూన్‌లోగా పంపవలెను.

(సం) కార్యదర్శి రామారావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంటు.

క్రీడారంగం

వింబుల్డన్ టెన్నిస్ డబుల్స్‌లో అయూలా, కృష్ణల గెలుపు

వింబుల్డన్, జూన్ 23: వింబుల్డన్ లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్స్ పురుషుల డబుల్స్ మొదటిరౌండు పోటీలలో నేడు ఆర్. కృష్ణన్ (భారత్), ఎల్. అయూలా (చిలీ) 3-1 సెట్లలో ఆస్ట్రేలియా జట్టు ఎఫ్. గార్డన్, ఆర్. హ్యూవిట్‌లను ఓడించారు. స్కోరు 10-8, 4-6, 10-8, 6-4.

కృష్ణన్, అయూలాలు మొదట్లో కలిసి కట్టుగా ఆడలేకపోయారు. కృష్ణన్ నిక్కచ్చగా సర్వ్ చేశాడు. వాలీయింగులో నైపుణ్యం ప్రదర్శించారు. ముఖ్యంగా కృష్ణన్ సర్వీస్ వారికి విజయం చేకూర్చినది. ఈ పోటీ 1½ గంటసేపు సాగినది.

రెండు కృష్ణన్, అయూలాలకు, ప్రత్యేకించి జట్టు గ్రేండా, మోలినారీలకు పోటీ జరుగుతుంది. గ్రేండా, మోలినారీ నేడు స్వీడిష్ జట్టు ఎస్. జెనిస్, స్టాక్‌ను ఓడించారు.

అమెరికా జూనియర్ ఛాంపియన్ ఎర్ల్ బ్యుఖాల్ నిన్న సింగిల్స్‌లో ఇటాలీ ప్రతినిధి ఎన్. పట్టుత్రాంబలిని ఓడించారు. వింబుల్డన్ మాజీ ఛాంపియన్స్, జడ్జ్ పాటీ, జాన్ బ్రాడ్ డ్రాబ్స్ కూడా నీగిపోయారు. పురుషుల సింగిల్స్ మొదటిరౌండ్స్ పోటీలలో ఎన్. ఎ. ఫ్రేజర్, పెల్లియు. ఎ. పెట్, జె. అల్రిక్, ఎ. సెగల్, బి. మాక్, ఎస్. డేవిస్, జి. ముల్లాయ్, కె. నియల్సన్, ఒ. సిరోలా, ఎమ్. జి. డేవిస్, టి. అల్రిక్. ఎస్. స్టాక్‌ఫర్డ్‌మున్నగు ప్రముఖ ఆటగాళ్ళు గెలుపొందారు.

స్త్రీల సింగిల్స్ పోటీలలో శ్రీమతి చీపర్ఫీల్డ్, ఫ్రేజ్. కుమారి క్రిస్టినిట్టామన్. కుమారి ఎ. హేడన్, కుమారి డి. ఆర్. హార్డ్, కుమారి ఎంజెలా మారిమర్, కుమారి వై. రామిరెజ్ ప్రభృతులు గెలుపొందారు.

లాంకషైర్‌తో పోటీకి భారత జట్టు ఎన్నిక

మాంచెస్టర్, జూన్ 23: అప్రాధాన్యంగా రెండవ టెస్ట్‌లో పాల్గొనలేకపోయిన భారత జట్టు కెప్టెన్ దత్తాజీరావు గయికవాడ్ రేపటినుంచి ఇక్కడి ఓల్డ్ ట్రాఫర్డ్ మైదానంలో లాంకషైర్‌లో జరిగే క్రికెట్ పోటీలో పాల్గొంటారు.

ఈ పోటీలో పాల్గొనే భారతి జట్టులో ఈ దిగువ పేర్కొన్న ఆటగాళ్ళు ఉన్నారు. గయికవాడ్, రాయ్, ఆప్టే, దేశాయ్, భూర్పాడే, గుప్తే, జయసింహ, కృపాల్ సింగ్, ముద్గల్, తిమాజే, ఉమ్రిగార్. 12 వ వాడు- సురేంద్రనాథ్.

బోర్డే, కంట్రాక్టర్, వజీర్లిల గాయాలు ఇంకా వయం కాలేదు.

ఇంగ్లండు, లాంకషైర్ 'బెస్ట్ ఫిఫ్టీన్' టి. గ్రేస్‌హో కొలదికాలు పాటు క్రికెట్ నుంచి విరమించుకొని విశ్రాంతి తీసుకొనడానికి నిశ్చయించినట్లు నేడు ప్రకటించారు.

నైరోబిలో భారత హాకీ జట్టు

నైరోబి, జూన్ 23: తూర్పు ఆఫ్రికాలో ఆరు వారాలపాటు పర్యటించే నిమిత్తం భారత హాకీజట్టు నేడు ఇక్కడికి వచ్చారు. వారికి నైరోబి విమానాశ్రయంలో కెన్యాలోని భారత కమిషనరు శ్రీ ఐ. జి. బహదూర్ సింగ్, కెన్యా హాకీ సంఘం అధికారులు స్వాగతమిచ్చారు.

భారత హాకీజట్టు ఎనిమిది 'టెస్ట్'లతో కలిపి మొత్తం 25 పోటీలలో పాల్గొంటారు.

భారతి జట్టు సమర్థంగా ఆడగలదని, ప్యాన ఉత్సాహకరంగా ఉండగలదని ఆశిస్తున్నట్లు మానేజరు శ్రీ ఆర్. దయాకిషన్ చెప్పారు.

భారతిజట్టులో ఈ దిగువ పేర్కొన్న ఆటగాళ్ళు ఉన్నారు: గోల్ - సి. నెరెముత్తు, ఎస్. దాస్. బాక్స్ - పృథ్వీపాల్ సింగ్, మణిలాల్ శర్మ, జి. గోన్సాల్వస్. హాఫ్‌బాక్స్ - మహేంద్ర సింగ్, ఇక్బాల్ సింగ్, జె. అంటోనీ, హెచ్. నిమాల్, భిగవాన్ దాసు. ఫార్వర్డ్స్ - ఎ. జబ్బార్, జె. పీటర్, ఎర్నెస్ట్, ఉధామ్‌సింగ్ (కెప్టెన్), పర్మనీందర్ సింగ్, జోగేంద్రసింగ్.

కిచ్‌ఫాక్టరి జట్టు గెలుపు

మద్రాసు, జూన్ 24: పావలీ సర్వీస్ సొసైటి నిర్వహిస్తున్న మహిళా లెజిస్లేటివ్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో గతి వాయం కోలం ఎమ్. యు. సి. మైదానంలో ఇంటిగ్రల్ కోచ్ ఫాక్టరి జట్టు 9 0 గోల్సుతో నేవలీ ఇండియన్ యూనైటెడ్ క్లబ్‌ను ఓడించారు.

ఫాక్టరి జట్టు తరుపున లెఫ్ట్ ఇన్. ఎడి. శ్రీనివాసులు అయిదుగోల్సు (హాట్ ట్రిక్ కూడా సాధించారు), శివాగెండు గోల్సు, రాజరామ్ కణ్ణియప్ప 5 వ గోలు సాధించారు.

బందరు క్రికెట్ పోటీ

బందరు, జూన్ 22: ఇక్కడి జాతీయ కళాశాల మైదానంలో జరిగిన క్రికెట్ పోటీలో పర్కిల్ పేట క్రికెట్ క్లబ్ జట్టు 54 పరుగుల నేడాతో కంబైన్డ్ ఎలెవన్‌ను ఓడించారు.

స్కోరు వివరాలు: పర్కిల్ పేట క్రికెట్ క్లబ్-81 (రమణ 24, రంగప్ప 15 రంగబాబు 15, కృష్ణకుమార్ 30 పరుగులకు అయిదు).

కంబైన్డ్ ఎలెవన్-27 (శోభనాద్రి 7 పరుగులకు మూడు, విఠల్ 10 పరుగులకు నాలు).

(స్వ. వి.)

నూజివీడు క్రికెట్ పోటీ

నూజివీడు, జూన్ 22: ఇక్కడ జరిగిన క్రికెట్ పోటీలో గువెన్యూ రిక్రియేషన్ క్లబ్ జట్టు ఆరువికెట్లతేడాతో నూజివీడు రిక్రియేషన్ క్లబ్‌ను ఓడించారు.

స్కోరు వివరాలు: రెవన్యూ రిక్రియేషన్ క్లబ్ జట్టు నాలుగు వికెట్ల నష్టానికి 78 పరుగులు చేసి ఇన్నింగ్సు ముగిసినట్లు ప్రకటించారు (డి. వి. ఎల్. ఎన్. రావు 47 నాట్ అవుటు, డి. వి. ఎల్. ఎన్. మూర్తి 18; డి. వి. రామశాస్త్రి 24 పరుగులకు మూడు). నూజివీడు రిక్రియేషన్ క్లబ్-59 (డి. వి. రామశాస్త్రి 32, డి. వి. ఎల్. ఎన్. రావు 26 పరుగులకు అయిదు, డి. వి. ఎల్. ఎన్. మూర్తి 20 పరుగులకు నాలుగు).

1960 జులైనాటికి ఉన్నతస్థాయి ఆయుర్వేద కళాశాల స్థాపన కృషి

రాష్ట్రప్రభుత్వము, ప్రజలు 5 లక్షలిస్తే మరో 5లక్షలు కేంద్రంఇస్తుందని లక్ష్మీపతిసూచన

ఏలూరు, జూన్ 20: రాష్ట్ర ప్రభుత్వము, ప్రజలు, కలిసి రు 2½ లక్షలు ఇవ్వగలిగితే, కేంద్రంనుంచి మరో రు 5 లక్షలు సహాయం తెప్పించుకుని 1960 జులైనుంచి ఒక ఉన్నతస్థాయి ఆయుర్వేద కళాశాలను, పరిశోధనా విభాగంతో సహా, ఏర్పాటుచేయవచ్చని ఆయుర్వేదబోర్డు అధ్యక్షులు శ్రీ ఆచంట లక్ష్మీపతి నిన్న ధన్వంతరి ఆలయంలో జరిగిన బహిరంగసభలో సూచించారు. ఇంకా ఇలా వివరించారు.

"గ్రామీణవైద్యసహాయానికి సంబంధించిన పథకాలను రూపొందించాము. ఇకవాటిని అమలుచేయడమే తరువాయి. ఆయుర్వేద విజ్ఞానాన్ని ప్రజలకు తెలియజేసి ఆ విధానంలో సమ్మకం కలిగించాలి. ఇందుకు ఆధునిక వైద్యపద్ధతులలో ముఖ్యమైనవి, అవసరమైనవి జోడించాలి. రాష్ట్రమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు కూడా ఆయుర్వేదాభివృద్ధిపట్ల చాలా సానుకూలంగానే ఉన్నారు. ఆయుర్వేద పరిశోధన కేంద్రం ఒకటి శ్రీశైలం ప్రాంతంలో ఏర్పాటుచేయాలని వారు సూచించారు. దానితోపాటు ఒక పోస్టుగ్రాడ్యుయేట్ శిక్షణకేంద్రం, ఒక ఉన్నతస్థాయి కళాశాలకూడా రాష్ట్రంలో ఏర్పాటుచేయటం ముఖ్యమని నా అభిప్రాయంగా తెలిపాను. ఆయుర్వేద కళాశాలల విస్తరణ, పరిశోధన అభివృద్ధికి, అయ్యేఖర్చులో రాష్ట్రప్రభుత్వం తనపంతుభరించే కేంద్రం సగం భరించడానికి సిద్ధంగా ఉన్నది. ఉన్నతస్థాయి కళాశాలను తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం అన్నార్యా వెలుగోల్పవం ఏమంజసం."

"ఆయుర్వేద అధ్యాపకులను మంచి వారిని, ఆకర్షణీయమైన జీతాలపై నియమించవలసి వస్తుంది."

శ్రీ లక్ష్మీపతి 24 తేదీన హైదరాబాదు వెళ్ళి ముఖ్యమంత్రికి తమ అభిప్రాయాలను వివరిస్తారు.

కైకరం పంచాయతీ

తాడేపల్లిగూడెం, జూన్ 21: ఏలూరుతాలూకా కైకరం పంచాయతీ అధ్యక్షుడుగా శ్రీ చెన్నారెడ్డి వెంకట కృష్ణమూర్తి యెన్నికైనారు.

మహిళల ప్రతినిధిగా శ్రీమతి చెన్నారెడ్డి భవిత్రజీవి యెన్నికైనారు.

(స్వ. వి.)

తిరుపతిలో వసతి సౌకర్యమునకు

"వెల్ కమ్ లాడ్జ్"

పంకజమహాలు మేడపైన.

సిల్కు, జవులి & జనరల్ మర్చెంట్స్

గాంధీరోడ్డు, తిరుపతి.

ఇటీవలనే కట్టిన ఆధునిక విశ్రాంతి భవనం. నవీన సౌకర్యాలు వసతులు, దారాళంగా గాలివీచే పర్నిచర్‌తో గదులు, టౌనుమధ్యగా వుంటూన్న స్థలము.

ఇంజనీరింగు చదువులు

యస్. యస్. యల్ సి. లేక మెట్రిక్యులేషను ప్యాసయిన తిప్పిన స్త్రీ పురుష విద్యార్థులకు, సివిల్, ఎలక్ట్రికల్ & మెకానికల్ ఇంజనీరింగు, గ్రూపులలో కలిగి మొత్తం లోయరు, హయ్యరు గ్రేడ్ టెక్నికల్ పరీక్షలకు రెడియో పర్విషనింగులో కిటి & గిల్డు పరీక్షలకు శిక్షణ ఇవ్వబడును. ఒకరూపాయి మనియార్డరు పంపి ప్రాస్పెక్టస్ కు అప్లికేషను ఫారములు తెప్పించుకొనవచ్చును. కోర్సు ప్రారంభము. 27-6-59.

ది మార్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్

గాంధీనగరము నాగేశ్వరరావుపేట్, విజయవాడ-2



Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty Street, Madras 1 Editor S. Sambhuprasad, Phone Madras 2544 & 21747, Hyderabad 5703